# తౌహీద్ – మూడవ స్థాయి

**[ తెలుగు ]**

## منهج التوحيد – المستوى الثالث

[اللغة التلغو ]


**రబువ జాలియాత్**

الجاليات بالربوة

అనువాదం : - ముహమ్మద్ కరీముల్లాహ్

ترجمة: – محمد كريم الله

పునర్విమర్శ : అబ్దుల్లాహ్ రెడ్డి

مراجعة: عبدالله رددي



**రబువ జాలియాత్ - రియాద్**

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

2008 -1429
islamhouse.com

ISLAMIC PROPAGATION OFFICE IN RABWAH
P.O. BOX 29465 ARRIYADH 11457
TEL: 014454900 - FAX: 014970126

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة
ص.ب ٢٩٤٦٥ الريـــــاض ١١٤٥٧
هاتـف ٠١٤٤٥٤٩٠٠ – فاكـــس ٠١٤٩٧٠١٢٦

# (التـــوحيـــد- 3)

# అత్-తౌహీద్ - 3

# At-Touheed - 3

**Translated by**
**Muhammed Kareemullah**

**Verified by**

**Name :** ______________________ **Contact No**____________ **Roll No:** ______ **Course:**___

# వారాల వారిగా పాఠ్యక్రమం

| వారం | విషయం | సమయం |
|---|---|---|
| ١ | అష్షిర్క్ - 1 | ٤٥ నిమిషాలు |
| ٢ | అష్షిర్క్ - 2 | ٤٥ నిమిషాలు |
| ٣ | అష్షిర్క్ - 3 | ٤٥ నిమిషాలు |
| ٤ | అష్షిర్క్ - 4 | ٤٥ నిమిషాలు |
| ٥ | అల్ కుఫ్ర్ - 1 | ٤٥ నిమిషాలు |
| ٦ | అల్ కుఫ్ర్ - 2 | ٤٥ నిమిషాలు |
| ٧ | అల్ కుఫ్ర్ - 3 | ٤٥ నిమిషాలు |
| ٨ | **మాధ్యమిక పరీక్షలు** | ٤٥ నిమిషాలు |
| ٩ | అన్నిఫాఖ్ - 1 | ٤٥ నిమిషాలు |
| ١٠ | అన్నిఫాఖ్ - 2 | ٤٥ నిమిషాలు |
| ١١ | ప్రపంచంలో నేడు షిర్క్ లో మునిగి ఉన్న వారెవరు - 1 | ٤٥ నిమిషాలు |
| ١٢ | ప్రపంచంలో నేడు షిర్క్ లో మునిగి ఉన్న వారెవరు - 1 | ٤٥ నిమిషాలు |
| ١٣ | అల్ బిదఆత్ - 1 | ٤٥ నిమిషాలు |
| ١٤ | అల్ బిదఆత్ - 2 | ٤٥ నిమిషాలు |
| ١٥ | అల్ బిద్ఆత్ - 3 | ٤٥ నిమిషాలు |

ఇస్లాం ధర్మం నేర్చుకోవటానికి చేసిన 4 నెలల ఈ ప్రయత్నంలో, నేను ఎంతవరకు సఫలీకృతమయ్యాను ..................... ?

| తేదీ | పరీక్ష / హోంవర్క్ - మొత్తం మార్కులు | మీరు పొందిన మార్కులు |
|---|---|---|
| | | |

| | | |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడూ, అపారకృపాశీలుడూ అయిన అల్లాహ్ పేరుతో

# 1. అష్షిర్క్ - దైవత్వంలో భాగస్వాములను చేర్చటం - الشرك

## నిర్వచనం:

అల్లాహ్ యొక్క దైవత్వం (తౌహీద్ రుబూబియత్) లో మరియు అల్లాహ్ యొక్క ఏకత్వపు ఆరాధనల (తౌహీద్ ఉలూహియత్) లో ఇంకెవరినైనా చేర్చటం, అంటే ఇతరులను అల్లాహ్ యొక్క భాగస్వాములుగా చేయటం. తౌహీద్ ఉలూహియత్ (అంటే దైవారాధనలలో అల్లాహ్ యొక్క ఏకత్వానికి వ్యతిరేకంగా, ఇతరులను భాగస్వాములుగా చేర్చటం - ఇంకో మాటలో బహుదైవారాధన చేయటం)లో బహుదైవారాధన ఎక్కువగా జరుగుతుంది. అల్లాహ్ తో పాటు ఇతరులను కూడా వేడుకోవటం, ప్రార్థించటం అనేది దీనిలోని ఒక విధానం. కేవలం అల్లాహ్ కే చెందిన ఏకదైవారాధనా పద్ధతులలో కొన్నింటిని ఇతరులకు ప్రత్యేకం చేయటం దీనిలోని మరొక విధానం. ఉదాహరణకు - బలి ఇవ్వటం, ప్రమాణం చేయటం, దిష్టి తీయటం, భయపడటం, ఆశించటం, భక్తి చూపటం (ప్రేమించటం) మొదలైనవి. క్రింద తెలుపబడిన కొన్ని ప్రత్యేక ఆధారాల మరియు మూలకారణాల వలన అష్షిర్క్ (అల్లాహ్ యొక్క ఏకదైవత్వంలో భాగస్వామ్యం కల్పించటం) అనేది, పాపాలన్నింటిలోను అత్యంత ఘోరమైన పాపంగా గుర్తింప బడినది.

1- పోలిక: షిర్క్ అనేది దివ్యగుణాలలో సృష్టికర్తను తన సృష్టితాలతో పోలిక కల్పిస్తున్నది. ఎవరైనా అల్లాహ్ తో పాటు ఇతరులను కూడా ఆరాధిస్తున్నట్లయితే, వారు అల్లాహ్ కు భాగస్వాములను చేర్చినట్లు అగును. ఇది అత్యంత ఘోరమైన దౌర్జన్యం (పాపిష్టి పని). దివ్యఖుర్ఆన్ లోని లుఖ్మాన్ అధ్యాయం 13వ వచనంలో అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు -

"إِنَّ الشِّرْكَ لَظُلْمٌ عَظِيمٌ" (لقمان ١٣) - భావం యొక్క అనువాదం – **{ఖచ్చితంగా, అష్షిర్క్ (బహుదైవారాధన) అనేది అత్యంత ఘోరమైన పాపిష్టి పని}**. దౌర్జన్యం (పాపిష్టి పని) అంటే ఒకదానికి చెందిన స్థానంలో వేరేది ఉంచటం. అంటే దేనికైనా చెందిన స్థానంలో దానిని కాకుండా వేరే దానిని ఉంచటం. కాబట్టి ఎవరైనా కేవలం అల్లాహ్ కు మాత్రమే చెందిన ఆరాధనలలో ఇతరులను కూడా చేర్చటమనేది, వారు తమ ఆరాధనలను తప్పుడు స్థానం లో ఉంచటమన్న మాట. ఇంకో మాటలో - అనర్హులైన వాటికి తమ ఈ ఉన్నతమైన బాధ్యతను (ఆరాధనను) సమర్పించటం. కాబట్టి, కేవలం అల్లాహ్ కు మాత్రమే చెందిన 'ఆరాధన' అనే దివ్యమైన

హక్కును, దాని స్థానం నుండి తప్పించి, వేరే స్థానంలో ఉంచటం అంటే అనర్హులైన, అయోగ్యులైన వేరే వాటికి సమర్పించటం అనేది అత్యంత ఘోరమైన మహాపాపంగా సృష్టకర్త ప్రకటించినాడు.

2- క్షమింపబడని ఘోరాతి ఘోరమైన మహాపాపం: ఎవరైతే ఈ ఘోరమైన మహాపాపం నుండి పశ్చాత్తాపం చెందకుండా, క్షమాభిక్ష వేడుకోకుండా చనిపోతారో, అటువంటి వారిని అల్లాహ్ (ఎట్టి పరిస్థితులలోను క్షమించనని) ప్రకటించెను. ఖుర్ఆన్ లోని అన్నీసా (స్త్రీలు) అనే అధ్యాయంలోని 48వ వచనంలో అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు

"إِنَّ اللَّهَ لا يَغْفِرُ أَنْ يُشْرَكَ بِهِ وَيَغْفِرُ مَا دُونَ ذَلِكَ لِمَنْ يَشَاءُ" - (النساء ٤٨)

భావం యొక్క అనువాదం – {తనకు భాగస్వాములను కల్పించటాన్ని (షిర్క్) అల్లాహ్ క్షమించడు; కాని ఇది (షిర్క్) కాక ఇతర పాపలన్నింటినీ ఆయన క్షమించవచ్చును}

3- స్వర్గం నిషేధించబడినది: ఎవరైతే తన ఆరాధనలలో ఇతరులకు భాగస్వామ్యం కల్పిస్తారో (బహుదైవారాధన) చేస్తారో అటువంటి వారికి అల్లాహ్ స్వర్గాన్ని నిషేధించెను. మరియు వారిని అల్లాహ్ శాశ్వతంగా నరకంలోనే ఉంచును. దివ్యఖుర్ఆన్ లోని అల్ మాయిదహ్ (వడ్డించిన విస్తరి) అనే అధ్యాయంలోని 72వ వచనంలో అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు -

"إِنَّهُ مَنْ يُشْرِكْ بِاللَّهِ فَقَدْ حَرَّمَ اللَّهُ عَلَيْهِ الْجَنَّةَ وَمَأْوَاهُ النَّارُ وَمَا لِلظَّالِمِينَ مِنْ أَنصَارٍ" (المائدة ٧٢)

భావం యొక్క అనువాదం– {తనతో పాటు ఇతరులను ఆరాధిస్తున్న వారి పై అల్లాహ్ స్వర్గాన్ని నిషేధించెను మరియు నరకంలోనే వారు శాశ్వతంగా ఉండబోతున్నారు. అటువంటి పాపిష్టులకు సహాయపడే వారెవ్వరూ ఉండరు}.

4- పుణ్యకార్యాలన్నీ వ్యర్థమవుతాయి: షిర్క్ (బహుదైవారాధన) కారణంగా చేసిన పుణ్యకార్యాలన్నీ నిష్ప్రయోజనమవుతాయి, వ్యర్థమవుతాయి, ఉపయోగపడకుండా పోతాయి. దివ్యఖుర్ఆన్ లోని అల్ అన్ ఆమ్ అధ్యాయంలోని 88వ వచనంలో అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు

"ذَلِكَ هُدَى اللَّهِ يَهْدِي بِهِ مَنْ يَشَاءُ مِنْ عِبَادِهِ وَلَوْ أَشْرَكُوا لَحَبِطَ عَنْهُمْ مَا كَانُوا يَعْمَلُونَ" - (الأنعام ٨٨)

భావం యొక్క అనువాదం – {ఇది అల్లాహ్ యొక్క మార్గదర్శకత్వం: ఎవరి ఆరాధనలైతే తనను మెప్పిస్తాయో, వారికి అల్లాహ్ దీనిని ప్రసాదిస్తాడు. ఒకవేళ వారు గనుక ఇతరులను అల్లాహ్ ఏకదైవత్వంలో భాగస్వాములుగా చేర్చితే, వారి చేసిన (కూడగట్టిన) పుణ్యకార్యాలన్నీ వ్యర్థమైపోతాయి}.

ఇంకా దివ్యఖుర్ఆన్ లోని అజ్జుమర్ అధ్యాయంలోని 70వ వచనంలో అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు

"وَلَقَدْ أُوحِيَ إِلَيْكَ وَإِلَى الَّذِينَ مِنْ قَبْلِكَ لَئِنْ أَشْرَكْتَ لَيَحْبَطَنَّ عَمَلُكَ وَلَتَكُونَنَّ مِنْ الْخَاسِرِينَ" - (الزمر ٧٠)

భావం యొక్క అర్థం – {కాని, ఏవిధంగా నైతే పూర్వీకుల ముందు అవతరించినదో, అదే విధంగా మీ దగ్గర కూడా ఇది అవతరింపబడి ఉన్నది. ఒకవేళ మీరు ఎవరినైనా (అల్లాహ్ యొక్క

ఏకదైవత్వంలో) చేర్చితే, నిశ్చయంగా మీ యొక్క (జీవితపు) ఆచరణలు నిష్ప్రయోజనమైపోతాయి మరియు మీరు తప్పక (అధ్యాత్మికంగా) నష్టపోయిన వారి పంక్తులలో చేర్చబడతారు}

5- <u>ప్రాణ సంపదలకు రక్షణ ఉండదు</u>: ఎవరైతే అల్లాహ్ యొక్క ఆరాధనలలో ఇతరులను భాగస్వాములుగా చేర్చుతారో, వారి యొక్క రక్తం (జీవితం) మరియు సంపద నిషిద్ధం కాదు. దివ్యఖుర్ఆన్ లోని అత్తౌబా అధ్యాయం లోని 5వ వచనంలో అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు.

"فَاقْتُلُوا الْمُشْرِكِينَ حَيْثُ وَجَدْتُمُوهُمْ وَخُذُوهُمْ وَاحْصُرُوهُمْ وَاقْعُدُوا لَهُمْ كُلَّ مَرْصَدٍ" -(التوبة ٥)

భావం యొక్క అనువాదం – {యుద్ధరంగంలో మీకు ఎదురైన ప్రతి బహుదైవారాధకుడితో (ఏకైక ఆరాధ్యుడైన సర్వలోక సృష్టికర్త యొక్క దైవత్వంలో ఇతరులను భాగస్వాములుగా చేర్చుతున్న వారితో) యుద్ధం చేయండి మరియు వారిని హతమార్చండి మరియు వారిని బంధించండి మరియు చుట్టుముట్టండి మరియు వారి ప్రతి యుద్ధతంత్రంలో, యుక్తిలో ఘోరవైఫల్యం నిరీక్షిస్తున్నది.}

**ఒకసారి ప్రవక్త ముహమ్మద్** సల్లల్లాహు అలైహి వ సల్లం **ఇలా ఉపదేశించారు**

– "أمرت أن أقاتل الناس حتى يقولوا لا إله إلا الله و يُقيموا الصلاة و يُؤتوا الزكاة"

అనువాదం - "లా ఇలాహ్ ఇల్లల్లాహ్ (కేవలం ఒక్క అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్యుడు ఎవ్వరూ లేరు) మరియు ముహమ్మదుర్రసూలుల్లాహ్ (ముహమ్మద్ ^ అల్లాహ్ యొక్క సందేశహరుడు) అని సాక్ష్యమిచ్చి, నమాజు స్థాపించి, విధిదానం (జకాత్) ఇచ్చే వరకు ప్రజలతో పోరు జరపమని (అల్లాహ్ నుండి) నాకు ఆజ్ఞ ఇవ్వబడినది. కాబట్టి వారు పైవిధంగా ఆచరిస్తే, వారి రక్తం మరియు సంపదకు ఇస్లామీయ ధర్మశాస్త్ర ఆదేశాల సందర్భంలో తప్ప, నా తరపున గ్యారంటీగా రక్షణ లభిస్తుంది.

6- <u>ఘోరాతి ఘోరమైన మహాపాపం</u>: షిర్క్ **(బహుదైవారాధన, అల్లాహ్ యొక్క ఏకైక దైవత్వంలో ఇతరులను చేర్చటం)** అనేది మహా పాపములలో ఘోరాతి ఘోరమైనది.

ఒకసారి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా సంబోధించారు - "ألا أنبئكم بأكبر الكبائر" - అనువాదం - **"ఘోరాతి ఘోరమైన మహాపాపం గురించి మీకు తెలియజేయ మంటారా?" మేము** (సహచరులం) **ఇలా సమాధానమిచ్చాం, "అవును, ఓ అల్లాహ్ యొక్క సందేశహరుడా ﷺ", వారు ఇలా పలికారు,** "الإشراك بالله وعقوق الوالدين" - అనువాదం - **"అల్లాహ్ తో ఇతరులెవరినైనా జతపర్చటం, తల్లిదండ్రులకు అవిధేయత చూపటం ..."**

కాబట్టి షిర్క్ (బహుదైవారాధన) అనేది అత్యంత ఘోరాతి ఘోరమైన దౌర్జన్యం (పాపిష్టి పని) మరియు తౌహీద్ (ఏకదైవత్వం) అత్యంత స్వచ్ఛమైనది, న్యాయమైనది. మరియు ఏదైనా సరే అల్లాహ్ యొక్క ఏకదైవత్వాన్ని ఖండిస్తున్నట్లయితే, తిరస్కరిస్తున్నట్లయితే, నిరాకరిస్తున్నట్లయితే, వ్యతిరేకిస్తున్నట్లయితే అది

అత్యంత ఘోరమైన దౌర్జన్యం (అన్యాయం) అవుతుంది. ఇంకా తన ఆరాధనలలో ఇతరులను భాగస్వాములుగా చేర్చే వారిపై అల్లాహ్ స్వర్గాన్ని నిషేధించెను. వారి జీవితం, సంపద, భార్య మొదలైనవి కేవలం తననే ఆరాధిస్తున్న ఏకదైవారాధకుల రక్షణ పరిధి లోనికి రావని అల్లాహ్ ప్రకటిస్తున్నాడు. ఇంకా తర్వాతి వారు మొదటి వారిని వారి బహుదైవారాధన కారణంగా ఖైదీ (దాసులుగా) చేయటానికి అనుమతి ఇవ్వబడుతున్నది. ఇంకా బహుదైవారాధకుల ఏ చిన్న మంచి పనినైనా సరే ఆమోదించటాన్ని లేదా ఎవరిదైనా సిఫారసు స్వీకరించటాన్ని లేదా పునరుత్థాన దినమున వారి పిలుపును అందుకోవటాన్ని అల్లాహ్ తిరస్కరించెను. ఎందుకంటే కేవలం అజ్ఞానం వలన, అల్లాహ్ కు భాగస్వామ్యం జతపర్చిన బహుదైవారాధకుడు అందరి కంటే ఎక్కువగా అవివేకుడు, మూఢుడు. అ విధంగా అతడు అల్లాహ్ పై దౌర్జన్యం (అన్యాయం) చెయ్యటమే కాకుండా స్వయంగా తనకు వ్యతిరేకంగా తానే దౌర్జన్యం (అన్యాయం) చేసుకుంటున్నాడు.

7- <u>ఒక లోపం మరియు తప్పిదం</u>: షిర్క్ (బహుదైవారాధన) అనేది ఒక లోటు, ఒక లోపం, ఒక దోషం, ఒక కళంకం, ఒక లొలుగు మరియు ఒక తప్పిదం - అల్లాహ్ యొక్క అత్యుత్తమమైన స్వభావం దీని (షిర్క్ భావనల) కంటే ఎంతో మహోన్నతమైనది. కాబట్టి, ఎవరైతే అల్లాహ్ యొక్క ఆరాధనలలో ఇతరులను భాగస్వాములుగా చేర్చుతున్నారో, అలాంటి వారు కేవలం అల్లాహ్ కే చెందిన ప్రత్యేక 'మహోన్నత స్థానాన్ని' తాము ఖండిస్తున్నామని మరియు వ్యతిరేకిస్తున్నామని స్వయంగా అంగీకరిస్తున్నట్లవు తున్నది.

## షిర్క్ (బహుదైవారాధన) లోని భాగాలు:

షిర్క్ (బహుదైవారాధన) రెండు విభాగాలుగా విభజింపబడినది.

**మొదటి విభాగం**: అష్షిర్క్ అల్ అక్బర్ (ఘోరమైన భాగస్వామ్యం) - ఇది ఇస్లాం ధర్మం నుండి బహిష్కరింపజేస్తుంది మరియు ఒకవేళ పశ్చాత్తాప పడి, క్షమాభిక్ష అర్థించకుండానే చనిపోయినట్లయితే, వారిని నరకాగ్నిలో శాశ్వతంగా శిక్షింపబడుతూ ఉండేటట్లు చేస్తుంది. దైవశక్తులనే మూఢనమ్మకంతో ఇతరులను దర్శించి, వాటికి బలి సమర్పించుకుని తద్వారా తమ కోరికలు పూర్తిచేయమని, కష్టాలు తీర్చమని వేడుకోవటం, సమాధులకు, జిన్నాతులకు, దుష్టశక్తులకు మొక్కు బడులు చెల్లించడం వంటి తెలిసిన ఏ ఆరాధననైనా సర్వలోక సృష్టికర్త, సర్వశక్తిసమర్థుడు అయిన అల్లాహ్ కు కాకుండా వేరే ఇతర వాటికి సమర్పించటం లేదా అల్లాహ్ తో పాటు వేరే ఇతర వాటికి కూడా సమర్పించటం. ఇంకా తమకు హాని చేయవద్దని చనిపోయిన వారిని, జిన్నాతులను, దుష్టశక్తులను, దయ్యాలను వేడుకోవటం మరియు కేవలం అల్లాహ్ మాత్రమే ప్రసాదించగలిగే శుభాలను అవి కూడా కలిగించ గలవని ఆశించి వాటిపై నమ్మకం పెట్టుకోవటం. దౌర్భాగ్యం కారణంగా ఈ రోజుల్లో దివ్యపురుషుల మరియు పుణ్యపురుషుల సమాధులపై గోపురాలు కట్టడం పెరిగి పోతున్నది. ఖుర్ఆన్ లో యూనుస్ అధ్యాయంలోని 18వ వచనంలో అల్లాహ్ ఇలా ఆదేశిస్తున్నాడు -

"وَيَعْبُدُونَ مِنْ دُونِ اللَّهِ مَا لا يَضُرُّهُمْ وَلا يَنْفَعُهُمْ وَيَقُولُونَ هَؤُلاءِ شُفَعَاؤُنَا عِنْدَ اللَّهِ" سورة يونس : ١٨

భావం యొక్క అనువాదం – {అల్లాహ్ తో పాటు వారు ఎటువంటి హాని కలిగించలేని మరియు ఎటువంటి శుభాలు కలిగించలేని ఇతరులను ఆరాధిస్తున్నారు. మరియు వారు ఇలా పలుకుతున్నారు: "ఇవి మా గురించి అల్లాహ్ దగ్గర సిఫారసు చేస్తాయి"}

**రెండవ విభాగం**: **అష్షిర్క్ అల్ అస్గర్ (అల్పమైన బహుదైవారాధన),** ఇది ఇస్లాం ధర్మం నుండి బహిష్కరింపజేయదు, కాని నిశ్చయంగా ఏకైక దైవారాధనకు తప్పక నశింప జేస్తుంది మరియు ఇది తప్పక ఘోరమైన భాగస్వామ్యానికి (అష్షిర్క్ అల్ అక్బర్) చేర వేస్తుంది. ఇది రెండు రకాలుగా విభజింపబడినది:

**మొదటి రకం: شـــرك ظـــاهر** బయటికి కనబడే షిర్క్, మరియు ఇది మాటల ద్వారా మరియు చేతల ద్వారా జరుగుతుంది.

**మాటలలో బయటికి కనబడే షిర్క్** అంటే అల్లాహ్ పై కాకుండా ఇతరులపై ప్రమాణం చేయటం ఒకసారి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించారు "من حلف بغير الله"- అనువాదం – "ఎవరైతే అల్లాహ్ పై కాకుండా ఇతరుల పై ప్రమాణం చేస్తారో, వారు అవిశ్వాసపు పని (లేదా అల్లాహ్ యొక్క ఏకత్వంలో భాగస్వామ్యాన్ని చేర్చిన పని) చేసిన దోషిగా శిక్షకు అర్హులవుతారు." మరొకసారి ఒక సహచరుడు - అల్లాహ్ మరియు మీరు ఏది తలిస్తే (అది జరుగుతుంది) అని వారితో పలికినప్పుడు, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తీవ్రంగా ఇలా స్పందించారు, "أجعلتني لله ندا" – అనువాదం - "నన్ను అల్లాహ్ కు సాటిగా చేస్తున్నారా? (అలా పలకే బదులు) కాని 'కేవలం అల్లాహ్ ఏదైతే తలుస్తాడో (అది జరుగుతుంది)' అని పలక వలెను." అలాగే 'అల్లాహ్ కోసం మరియు ఫలానా ఫలానా వారికోసం' అని పలికే బదులు, ఎవరైనా ఇలా పలకవలెను "ఏదైతే అల్లాహ్ తలుస్తాడో, ఆ తర్వాత ఫలానా ఫలానా వారు తలుస్తారో' అని పలక వలెను. ఎందుకంటే 'అల్లాహ్ తర్వాత ఫలానా ఫలానా' అని పలకటంలో 'తర్వాత' అనే పదం పరంపర క్రమాన్ని తగ్గిస్తున్నది. కాబట్టి, దాసుడి ఇష్టాని కంటే ముందు అల్లాహ్ యొక్క ఇష్టం వస్తున్నది. దివ్యఖుర్ఆన్ లోని అత్తక్వీర్ అధ్యాయంలోని 29వ వచనంలో అల్లాహ్ ఇలా ఉపదేశిస్తున్నాడు "وَمَا تَشَاءُونَ إِلا أَنْ يَشَاءَ اللَّهُ رَبُّ الْعَالَمِينَ" (التكوير ٢٩) – భావం యొక్క అనువాదం – {కాని మీరు ఇష్టపడలేరు, కాని సర్వలోకాల పరిపాలకుడైన ఒక్క అల్లాహ్ తప్ప}. ఇక 'మరియు' అనే పదం, తెలిపిన వైఖరి ప్రకారం ఇది జతపర్చటాన్ని మరియు పంచుకోవటాన్ని సూచిస్తుంది. ఉదాహరణగా " నాకు సహాయపడే వారిలో అల్లాహ్ మరియు మీరు" అనేది మరియు "ఇది అల్లాహ్ యొక్క మరియు మీ యొక్క దీవెనల వలన" .

**చేతలలో బయటికి కనబడే షిర్క్** – అంటే ఆపదలను, కష్టాలను తొలగిస్తుందని మరియు వాటి నుండి రక్షిస్తుందని, రింగు తొడగటం లేదా త్రాడు లేక దారం కట్టుకోవటం. ఏదేమైనప్పటికీ, ఈర్ష్యాసూయాల నుండి, దిష్టి తగలటం నుండి కాపాడుకోవటం కోసం రక్షాబంధనలు, తాయెత్తులు, తావీజుల వంటివి కట్టుకోవలెనని అల్లాహ్ యొక్క ఇస్లామీయ ధర్మ శాస్త్రం (షరియత్) లో ఎక్కడా ప్రకటింప బడలేదు. కాబట్టి ఎవరైనా ఇటువంటి మంత్రతంత్రములను సహాయపడతాయని విశ్వసిస్తూ, వాటిని ఉపయోగిస్తున్నట్లయితే షిర్క్ అల్ అస్గర్ (అల్పమైన భాగస్వామ్యం) చేస్తున్న వారవుతారు. కాని ఒకవేళ ఎవరైనా ఆ తాయెత్తుల వంటివి స్వయంగా తమకు లాభం

చేకూర్చుతాయని నమ్మితే, వారు షిర్క్ అల్ అక్బర్ (ఘోరమైన మహాపాపం) చేస్తున్న వారవుతారు. ఎందుకంటే వారు అల్లాహ్ పై కాకుండా ఇతర వాటిపై ఆధారపడుతున్నారు.

**రెండవ రకం: شرك خفي** బయటికి కనబడని, రహస్యమైన షిర్క్ మరియు ఇది తలంపుల, సంకల్పం, కోరికల, ఇష్టాయిష్టాల ద్వారా ఇతరులకు చూపాలనే ఉద్దేశంతో జరుగుతుంది. ఎవరికైనా చూపించాలనే సంకల్పంతో, వారు తనను పొగడాలనే కోరికతో ప్రార్థనలు చేయటం. ఉదాహరణకు ప్రజలు తనను పొగడాలనే ఉద్దేశంతో ప్రార్థనలు చేస్తూ, ఇతరులకు దానధర్మాలు చేయటం, ఇంకా తన కంఠస్వరాన్ని ప్రజలు పొగడాలని మంచి ఖిరాత్ తో ఖుర్ఆన్ పారాయణం చేయటం. ఈ సంకల్పం తప్పక వారి ఆరాధనలను నిర్వీర్యం చేస్తుంది. దివ్యఖుర్ఆన్ లోని అల్ కహఫ్ అనే అధ్యాయంలోని ౧౧౦వ వచనంలో అల్లాహ్ ఇలా ఆదేశిస్తున్నాడు.

"فَمَنْ كَانَ يَرْجُوا لِقَاءَ رَبِّهِ فَلْيَعْمَلْ عَمَلاً صَالِحًا وَلا يُشْرِكْ بِعِبَادَةِ رَبِّهِ أَحَدًا" - (الكهف ١١٠)

భావం యొక్క అనువాదం – {తన ప్రభువు ను కలవబోతున్నామని ఎవరైతే భావిస్తున్నారో, వారు పుణ్యకార్యాలు చేయవలెను మరియు అల్లాహ్ కు భాగస్వామిగా ఎవరినీ అంగీకరించకూడదు}.

ఒకసారి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించారు,

" أخوف ما أخاف عليكم الشرك الأصغر "

"నేను మీ గురించి ఎక్కువగా భయపడేది ఏమిటంటే అష్షిర్క్ అల్ అస్గర్ **(అల్పమైన బహుదైవారాధన)**" అప్పుడు సహచరులు ఇలా ప్రశ్నించారు. 'అష్షిర్క్ అస్గర్ (అల్పమైన బహుదైవారాధన) అంటే ఏమిటి, ఓ అల్లాహ్ యొక్క ప్రవక్తా ﷺ?', వారిలా జవాబిచ్చారు - "అర్రియా' **الرياء** (show off పనులు)". ఉదాహరణకు ప్రపంచంలో కొన్ని లాభాలు పొందటానకి ప్రార్థనలు చేయటం. అలాంటి సంకల్పంలో కొందరు వ్యక్తులు హజ్ యాత్ర చేస్తారు, అజాన్ (నమాజు కోసం పిలిచే పిలుపు) ఇస్తారు, నమాజులో ప్రజలకు నాయకత్వం వహించి, బదులుగా పైసలు తీసుకుంటారు, ఇస్లామీయ ధర్మ విద్యను అభ్యసిస్తారు, ఇంకా ధనం కోసం ధర్మయుద్ధం (జిహాద్) లో పాల్గొంటారు. వారి గురించి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రకటించారు "تعس عبد الدينار" – అనువాదం – "దీనార్ దాసుడు, దిర్హమ్ దాసుడు, ఖమీలా (మందమైన మెత్తని ఉన్నతమైన వస్త్రం) దాసుడు మరియు ఖమీసా (మంచి దుస్తుల) దాసుడు నశించిపోవుగాక, ఎందుకంటే వాటితో అతడు సంతృప్తి పడినాడు అవి దొరకకపోతే అతడు సంతోషం చెందడు (అసంతృప్తి చెందతాడు)"

ఇబ్నె ఖయ్యూం అనే ప్రముఖ ఇస్లామీయ పండితుడు ఇలా తెలిపెను, 'సంకల్పంలో మరియు భావాలలో బహుదైవారాధన అంటే 'అది తీరాలు లేని ఒక సముద్రం లాంటిది, చాలా తక్కువ మంది అందులో నుండి బతికి బయట పడినారు'. కాబట్టి, ఎవరైనా సరే, ఏదైనా పనిని అల్లాహ్ ను కాకుండా వేరే ఇతరులను సంతృప్తి పరచటానికి చేసినా మరియు అల్లాహ్ వైపుకు కాకుండా వేరే ఇతరుల దరి చేరి, వేడుకున్నా, వారు తమ సంక్పంలో మరియు ఆలోచనలలో షిర్క్ (అల్లాహ్ యొక్క ఏకత్వంలో భాగస్వామ్యం కల్పించటం) చేసిన వారవుతారు. దానికి విరుద్ధంగా, దైవ విశ్వాసం అంటే తమ మాటలలో, చేతలలో మరియు సంకల్పంలో,

భావాలలో అల్లాహ్ కు విశ్వసనీయుడిగా జీవించటం అన్నమాట. ఇదియే తన దాసుల నందరినీ ఆచరించమని అల్లాహ్ ఆదేశించిన ఇబ్రహీం అలైహిస్సలాం యొక్క హనీఫా ధర్మం (బహుదైవారాధన నుండి ఏక దైవరాధన వైపునకు మరలటం). ఈ ధర్మం కాకుండా వేరే ఇతర ఏ ధర్మాన్నీ అల్లాహ్ తీర్పుదినం నాడు స్వీకరించడు. హనీఫా ధర్మాన్ని ఉన్నది ఉన్నట్లుగా తిరిగి బోధించటమే ఇస్లాం ధర్మంలోని సుగుణం. దివ్యఖుర్ఆన్ లోని ఆలె ఇమ్రాన్ అధ్యాయంలోని ౮౫వ వచనంలో అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు

– ''وَمَنْ يَبْتَغِ غَيْرَ الإِسْلامِ دِينًا فَلَنْ يُقْبَلَ مِنْهُ وَهُوَ فِي الْآخِرَةِ مِنْ الْخَاسِرِينَ'' سورة آل عمران : ٨٥

దివ్యవచనపు భావం యొక్క అనువాదం – {ఎవరైనా ఇస్లాం ధర్మాన్ని కాకుండా వేరే ఇతర ధర్మాన్ని అనుసరించాలని కోరుకుంటే, అది ఎన్నటికీ స్వీకరించబడదు. మరియు పరలోకంలో వారు నష్టపోయిన వారి (పుణ్యాలన్నీ కోల్పోయిన వారి) శ్రేణులలో ఉంటారు}. వాస్తవానికి ఇదే ఇబ్రాహీం అలైహిస్సలాం యొక్క సురక్షిత విశ్వాసం, దీనిని తిరస్కరించిన వారందరూ అజ్ఞానంలో అట్టడుగు స్థాయికి చేరుకున్నవారే.''

అష్షిర్క్ అల్ అక్బర్ (అత్యంత ఘోరాతి ఘోరమైన బహుదైవారాధన) మరియు అష్షిర్క్ అల్ అస్గర్ (అల్పమైన బహుదైవారాధన) ల మధ్య ఉన్న కొన్ని ప్రధాన విభేదాలను ఇక్కడ పున:పరిశీద్దాం:

1- అష్షిర్క్ అల్ అక్బర్ ప్రజలను ఇస్లాం నుండి బహిష్కరింప జేస్తుంది. కాని అష్షిర్క్ అల్ అస్గర్ ప్రజలను ఇస్లాం నుండి బహిష్కరింప జేయదు.

2- అష్షిర్క్ అల్ అక్బర్ ప్రజలను నరకాగ్నిలో శాశ్వత నివాసం ఏర్పరుస్తుంది. కాని అష్షిర్క్ అల్ అస్గర్ ప్రజలను నరకాగ్ని లో శాస్వత నివాసం ఏర్పరచదు. కొంతకాలం శిక్షను అనుభవించిన తర్వాత అలాంటి వారిని నరకాగ్నిలో నుండి బయటకు తీయటం జరుగును.

3- అష్షిర్క్ అల్ అక్బర్ వలన చేసిన పుణ్యకార్యాలన్నీ ఎందుకూ పనికి రాకుండా పోతాయి. ప్రపంచ జీవితంలో చేసిన మంచి పనులు, పుణ్యకార్యాలు పరలోకంలో నిష్ప్రయోజనమైపోతాయి. అష్షిర్క్ అల్ అస్గర్ వలన అలా జరుగదు. అయితే లభించే పుణ్యాలు తగ్గుతాయి.

అష్షిర్క్ అల్ అక్బర్ వలన ప్రాణం మరియు సంపద సంరక్షణలో ఉండవు. కాని అష్షిర్క్ అల్ అస్గర్ వలన సంఅక్షణలో ఉంటాయి.

## 2. అల్ కుఫ్ర్ - అవిశ్వాసం - الكفر

**నిర్వచనం:** దైవవిశ్వాసానికి బద్ధ విరుద్ధమైనది అల్ కుఫ్ర్ (అవిశ్వాసం). కాబట్టి కుఫ్ర్ (అవిశ్వాసం) అంటే అల్లాహ్ పై విశ్వాసాన్నీ, అల్లాహ్ యొక్క సందేశహరులపై విశ్వాసాన్ని నిరాకరించటం. అది అబద్ధాలతో, అపనిందలతో, అభియోగాలతో కూడినదైనా కావచ్చు లేదా అవి లేకుండా నిరాకరించటమైనా కావచ్చు. కాబట్టి ఇస్లాం ధర్మం పై ఎటువంటి సందేహం, అనుమానం ఉన్నా, దానిలోని కొన్ని నియమాలను విడిచి పెట్టినా, ఇస్లాం స్వీకరించీ శత్రుత్వం, గర్వం లేక తమ పూర్వపు జీవితం అసత్యమార్గం వైపుకు పోవటం జరిగినా అది అవిశ్వాసం క్రిందికే వస్తుంది. కాబట్టి ఎవరైనా అవిశ్వసకుడిగా మారిపోవటానికి ఇవి చాలు. ఇంకా, నిరాకరించటమనేది చాలా చాలా ఘోరమైనది.

**విభజన:** కుఫ్ర్ రెండు భాగాలుగా విభజింపబడినది: కుఫ్ర్ అక్బర్ (ఘోరమైన అవిశ్వాసం) మరియు కుఫ్ర్ అస్గర్ (అల్పమైన అవిశ్వాసం)

**1) మొదటి భాగం: كفر أكبر** కుఫ్ర్ అక్బర్ (**ఘోరమైన అవిశ్వాసం**), ఇది ఇస్లాం ధర్మం నుండి బహిష్కరింప జేస్తుంది. దీని ఐదు ఉపభాగాలుగా విభజింప బడినది:

a) **మొదటి ఉపభాగం: كفر التكذيب** విరుద్ధమైన అవిశ్వాసం. దీనికి ఋజువు -

ఖుర్ఆన్ లోని అంకబూత్ అధ్యాయంలోని 68వ వచనంలో అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు -

"وَمَنْ أَظْلَمُ مِمَّنْ افْتَرَى عَلَى اللَّهِ كَذِبًا أَوْ كَذَّبَ بِالْحَقِّ لَمَّا جَاءَهُ أَلَيْسَ فِي جَهَنَّمَ مَثْوًى لِلْكَافِرِينَ" العنكبوت ٦٨

దివ్యవచనపు భావం యొక్క అనువాదం – {అల్లాహ్ వ్యతిరేకంగా అసత్యం పలికే వాడి కంటే లేదా తన దగ్గరకు వచ్చిన సత్యాన్ని తిరస్కరించిన వాడి కంటే ఎక్కువ పాపిష్టి ఎవరు? అటువంటి సత్యతిరస్కారులకు నరకంలో శాశ్వతమైన పక్కా నివాసం లేదా?}

b) **రెండవ ఉపభాగం: كفر الإباء** లోలోపలి అవిశ్వాసంతో పాటు తిరస్కారం మరియు దురహంకారంతో కూడిన అవిశ్వాసం. దీనికి ఋజువు - దివ్యఖుర్ఆన్ లోని అల్ బఖర (ఆవు) అధ్యాయంలోని 34వ వచనంలో అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు -

"وَإِذْ قُلْنَا لِلْمَلَائِكَةِ اسْجُدُوا لِآدَمَ فَسَجَدُوا إِلا إِبْلِيسَ أَبَى وَاسْتَكْبَرَ وَكَانَ مِنْ الْكَافِرِينَ" البقره ٣٤

దివ్యవచనపు భావం యొక్క అనువాదం – {మేము దైవదూతలకు ఇలా ఆజ్ఞాపించాము: "ఆదం (అలైహిస్సలాం) కు సాష్టాంగ పడండి:" మరియు వారు సాష్టాంగ పడినారు: కాని, ఇబ్లీస్ మాత్రం పడలేదు: అతడు తిరస్కరించాడు మరియు దురహంకారి అయ్యాడు: అతడు సత్యతిరస్కారులలోని వాడై పోయాడు}.

c) **మూడవ ఉపభాగం: كفر الشك** సందేహాస్పదమైన మరియు అనుమానంతో కూడిన **అవిశ్వాసం.** దీనికి ఋజువు - దివ్యఖుర్ఆన్ లోని అల్ బఖర (ఆవు) అధ్యాయంలోని 34వ వచనంలో అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు -

وَدَخَلَ جَنَّتَهُ وَهُوَ ظَالِمٌ لِنَفْسِهِ قَالَ مَا أَظُنُّ أَنْ تَبِيدَ هَذِهِ أَبَدًا. وَمَا أَظُنُّ السَّاعَةَ قَائِمَةً وَلَئِنْ رُدِدْتُ إِلَى رَبِّي لأَجِدَنَّ خَيْرًا مِنْهَا مُنْقَلَبًا. قَالَ لَهُ صَاحِبُهُ وَهُوَ يُحَاوِرُهُ أَكَفَرْتَ بِالَّذِي خَلَقَكَ مِنْ تُرَابٍ ثُمَّ مِنْ نُطْفَةٍ ثُمَّ سَوَّاكَ رَجُلا. لَكِنَّا هُوَ اللَّهُ رَبِّي وَلا أُشْرِكُ بِرَبِّي أَحَدًا – الكهف ٣٥ - ٣٨

దివ్యవచనపు భావం యొక్క అనువాదం – {అతడు తన తోటలోప్రవేశించాడు: " ఎన్నటికైనా ఈ సంపద నశిస్తుందని నేను భావించటం లేదు. ఎప్పటికైనా ప్రళయం ఘడియ వస్తుందనే నమ్మకం కూడా నాకు లేదు. అయినప్పటికీ, ఒకవేళ ఎప్పుడైనా నేను నా ప్రభువు సన్నిధికి మరలింపబడినట్లయితే తప్పకుండా దీనికంటే మహోజ్వలమైన స్థానాన్ని పొందుతాను." అప్పుడు అతడి పొరుగువాడు

అతనితో ఇలా పలికాడు " నిన్ను మట్టితోనూ, తర్వాత వీర్యబిందువుతోనూ పుట్టించి, ఒక సంపూర్ణ మానవునిగా తీర్చిదిద్దిన ఆయనను నీవు తిరస్కరిస్తున్నావా?" ఇక నా విషయంలో, అల్లాహ్ యే నా ప్రభువు. నేను ఎవరినీ ఆయనకు భాగస్వామిగా చేయను}.

d) **నాలుగవ ఉపభాగం**: كفر الإعراض దారి మరలించే అవిశ్వాసం.

దీనికి ఋజువు - ఖుర్ఆన్ లోని అల్ అహ్ ఖాఫ్ లోని 3వ వచనంలో అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు -

"وَالَّذِينَ كَفَرُوا عَمَّا أُنْذِرُوا مُعْرِضُونَ" الاحقاف ٣

దివ్యవచనపు భావం యొక్క అనువాదం–{ఎవరైతే దైవవిశ్వాసాన్ని తిరస్కరిస్తారో, వారు హెచ్చరింప బడిన తీవ్ర పరిమాణాల వైపుకు మళ్ళింపబడతారు}.

e) **ఐదవ ఉపభాగం**: **كفر النفاق** కపటత్వపు అవిశ్వాసం.

దీనికి ఋజువు - దివ్యఖుర్ఆన్ లోని అల్ మూనాఫిఖూన్ అధ్యాయంలోని 3వ వచనంలో అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు -

"ذَلِكَ بِأَنَّهُمْ آمَنُوا ثُمَّ كَفَرُوا فَطُبِعَ عَلَى قُلُوبِهِمْ فَهُمْ لا يَفْقَهُونَ"المنافقون ٣

దివ్యవచనపు భావం యొక్క అనువాదం–{దీనికంతటికీ కారణం, వారు విశ్వసించిన తర్వాత తిరస్కరించటమే. అందుకని వారి హృదయాలపై ముద్రవేయబడినది, ఇక వారు దేనినీ అర్థం చేసుకోలేరు}.

2) **రెండవ భాగం: كفـر أصـغر కుఫ్ర్ అస్గర్ (అల్పమైన అవిశ్వాసం)** ఇది ఇస్లాం ధర్మం నుండి బహిష్కరింప జేయదు. కాని, ఇది ఆచరణలో ఉండే అవిశ్వాసం.(a practical disbelief). వాస్తవానికి, ఇవి ఖుర్ఆన్ మరియు సున్నత్ లలో తెలుపబడిన ఘోరమైన అవిశ్వాసం వరకు చేర్చని చిన్న, చిన్న అల్పమైన అవిశ్వాసములు - ఉదాహరణకు అల్లాహ్ అనంతమైన దయామయుడు అనే సుగుణంలో అవిశ్వాసం కలిగి ఉండటం. దివ్యఖుర్ఆన్ లోని అన్నహల్ అధ్యాయంలోని 112వ వచనంలో అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు-

"وَضَرَبَ اللَّهُ مَثَلا قَرْيَةً كَانَتْ آمِنَةً مُطْمَئِنَّةً يَأْتِيهَا رِزْقُهَا رَغَدًا مِنْ كُلِّ مَكَانٍ فَكَفَرَتْ بِأَنْعُمِ اللَّهِ" سورة النحل : ١١٢

దివ్యవచనపు భావం యొక్క అనువాదం–{అల్లాహ్ ఒక పట్టణానికి సంబంధించిన ఉదాహరణ ఇస్తున్నాడు: ఆ పట్టణం శాంతిమయమూ, సంతృప్తికరమూ అయిన జీవితాన్ని గడుపుతూ ఉండేది. ప్రతి వైపు నుండి దానికి ఆహారం పుష్కలంగా చేరుతూ ఉండేది. అప్పుడు అది అల్లాహ్ ఆశీర్వాదాలకు కృతఘ్నుత చూపటం ప్రారంభించినది}

ఇంకా ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం బోధించిన హదీథ్ {"سباب المسلم فسوق و قتاله كفر" అనువాదం - "ఒక ముస్లిం ను దూషించటం, తిట్లు తిట్టడం, దుర్భాష లాడటం వంటివి దౌర్జన్యం, దురాగతం క్రిందకు వస్తుంది మరియు ముస్లింతో పోట్లాడటమనేది అవిశ్వాసం క్రిందకు వస్తుంది" (సహీహ్

బుఖారీ మరియు సహీ ముస్లిం హదీథ్ గ్రంథాలలో నమోదు చేయబడినది)} ప్రకారం ముస్లిం తో పోట్లాడటమనేది, జగడం చేయటమనేది కూడా అల్పమైన అవిశ్వాసం క్రిందకు వస్తుంది}.

ఇంకో హదీథ్ లో (సహాబుఖారీ మరియు సహీ ముస్లిం హదీథ్ గ్రంథాలు) ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా ఉపదేశించారు - " لا ترجعوا بعدي كفاراً يضرب بعضكم رقاب بعض " - అనువాదం – "నా తర్వాత ఒకరినొకరు గొంతులు కోసుకుంటూ అవిశ్వాసం వైపునకు మరలిపోవద్దు".

అల్లాహ్ పై కాకుండా ఇతరులపై ప్రమాణం చేయటం - కూడా అవిశ్వాసం క్రిందికే వస్తుంది. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా ఉపదేశించారు "من حلف بغير الله" - అనువాదం – "అల్లాహ్ పై కాకుండా వేరే ఇతర వాటిపై ప్రమాణం చేసేవారు అవిశ్వాసం చేసిన దోషి అవుతారు (లేదా అల్లాహ్ తో పాటు ఇతరులను భాగస్వాములుగా చేసేవారు)".

ఇలాంటివి అల్పమైన అవిశ్వాసపు పనులుగా గుర్తించబడినాయి. ముస్లింలు ఏదైనా ఘోర పాపం చేసినా కూడా, వారు విశ్వాసులుగానే ఉంటారు. దీనికి ఋజువు దివ్యఖుర్ఆన్ లోని అల్ బఖర అధ్యాయంలోని 178వ వచనంలో అల్లాహ్ యొక్క ప్రకటన.

"يَاأَيُّهَا الَّذِينَ آمَنُوا كُتِبَ عَلَيْكُمْ الْقِصَاصُ فِي الْقَتْلَى"البقره ١٧٨

- దివ్యవచనపు అనువాదం – {ఓ విశ్వాసులారా! హత్యా వ్యవహారాలలో మీ కొరకు ప్రతీకార న్యాయం సరిసమానంగా నిర్ణయించబడినది}. దీని నుండి తెలిసిన దేమిటంటే విశ్వాసులై ఉండీ హత్య చేసిన వారిని ధర్మశాసనం నుండి తప్పించ చేయలేదు. ఇంకా అల్లాహ్ వారిని, హత్య చేయబడిన వారి బంధువుల సోదరులుగా పరిగణించినాడు. దీనికి ఋజువు దివ్యఖుర్ఆన్ లోని అల్ బఖర అధ్యాయంలోని 178వ వచనంలో అల్లాహ్ యొక్క ప్రకటన.

"فَمَنْ عُفِيَ لَهُ مِنْ أَخِيهِ شَيْءٌ فَاتِّبَاعٌ بِالْمَعْرُوفِ وَأَدَاءٌ إِلَيْهِ بِإِحْسَانٍ" البقره ١٧٨

- దివ్యవచనపు అనువాదం – {ఒకవేళ హతుని సోదరుడు హంతకుణ్ణి కనికరించదలిస్తే, న్యాయ సమ్మతంగా రక్తశుల్క నిర్ణయం జరగాలి. హంతకుడు ఉత్తమమైన రీతిలో అతనికి రక్తధనాన్ని చెల్లించాలి.}. నిశ్చయంగా ఇది ఇస్లాం ధర్మంలోని ఉత్తమమైన సోదర భావాన్ని తెలియజేస్తున్నది.

దివ్యఖుర్ఆన్ లోని హుజురాత్ అధ్యాయంలోని 9వ వచనంలో అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు.

"وَإِنْ طَائِفَتَانِ مِنْ الْمُؤْمِنِينَ اقْتَتَلُوا فَأَصْلِحُوا بَيْنَهُمَا" سورة الحجرات : ٩

అనువాదం – {ఒకవేళ విశ్వాసులలోని రెండు వర్గాల వారు పరస్పరం పోట్లాడుకుంటే వారి మధ్య రాజీ కుదర్చండి}.

దివ్యఖుర్ఆన్ లోని హుజురాత్ లోని 10వ వచనంలో చివరికి అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు.

"إِنَّمَا الْمُؤْمِنُونَ إِخْوَةٌ فَأَصْلِحُوا بَيْنَ أَخَوَيْكُمْ" سورة الحجرات :١٠

అనువాదం – {విశ్వాసులు పరస్పరం అన్నదమ్ములు. కనుక మీ సోదరుల మధ్య సంబంధాలను సంస్కరించండి. అల్లాహ్ కు భయపడండి. మీ పై దయచూపటం జరగవచ్చు} quoted from "The Explanation of the Tahawiah", briefly.

మనం ఇప్పుడు ఘోరమైన అవిశ్వాసానికి (అష్షిర్క్ అల్ అక్బర్) మరియు అల్పమైన అవిశ్వాసానికి (అష్షిర్క్ అల్ అస్గర్) మధ్య గల భేదాలను క్లుప్తంగా గమనిద్దాం:

ఘోరమైన అవిశ్వాసానికి (అష్షిర్క్ అల్ అక్బర్) ఇస్లాం ధర్మం నుండి బహిష్కరింప జేస్తుంది మరియు పుణ్యాలను నిర్వీర్యం చేస్తుంది. అల్పమైన అవిశ్వాసం (అష్షిర్క్ అల్ అస్గర్) ఇస్లాం ధర్మం నుండి బహిష్కరింప జేయదు, పుణ్యాలను నశింపజేయదు కాని వాటి ప్రతిఫలాన్ని తగ్గిస్తుంది. ఇంకా నేరస్థుడిలో అల్లాహ్ యొక్క భయాన్ని కలుగజేస్తుంది.

ఘోరమైన అవిశ్వాసం (అష్షిర్క్ అల్ అక్బర్) వలన నరకాగ్నిలో శాశ్వతంగా ఉంచబడతారు. కాని అల్పమైన అవిశ్వాసం (అష్షిర్క్ అల్ అస్గర్) అలా చేయక, శిక్ష పూర్తయ్యే వరకు మాత్రమే నరకాగ్నిలో ఉంచుతుంది.

ఘోరమైన అవిశ్వాసం (అష్షిర్క్ అల్ అక్బర్) ప్రాణాన్ని మరియు సంపదను రక్షించదు. కాని అల్పమైన అవిశ్వాసం (అష్షిర్క్ అల్ అస్గర్) అలా చేయదు, అంటే సంరక్షిస్తుంది.

అవిశ్వాసికి మరియు విశ్వాసికి మధ్య శత్రుత్వాన్ని ఘోరమైన అవిశ్వాసం (అష్షిర్క్ అల్ అక్బర్) తప్పని సరి చేస్తుంది. ఈ విధంగా విశ్వాసులు అవిశ్వాసులను (ఎంత దగ్గరి బంధువులైనా సరే) ప్రేమించకుండా మరియు సహాయపడకుండా కట్టుదిట్టం చేస్తుంది (నిరోధిస్తుంది). కాని అల్పమైన అవిశ్వాసం (అష్షిర్క్ అల్ అస్గర్) అవిశ్వాసిని ప్రేమించటం మరియు సహాయపడటం నుండి పూర్తిగా నిరోధించదు. అల్పమైన అవిశ్వాసం ఉన్న వారు తమ విశ్వాసాన్ని దాచి ఉంచినంత కాలం ఇంకా ఎక్కువగా ప్రేమించబడతారు. కాని విశ్వాసాన్ని బయటపెట్టి మరీ పాపాలు చేస్తున్నవారు, అవిధేయత చూపిస్తున్నవారు అసహ్యించుకోబడతారు మరియు శత్రుత్వాన్ని ఎదుర్కోవలసి వస్తుంది.

## 3. అన్నిఫాఖ్ - కపటత్వం - النفاق

ఇస్లామీయ ధర్మశాస్త్రం ప్రకారం కపటత్వం అంటే ఇస్లాం ధర్మ ఆచరణలను మరియు మంచి సంకల్పాన్ని ప్రదర్శిస్తూ, అవిశ్వాసాన్ని మరియు చెడు సంకల్పాన్ని దాచటం. దీనికా పేరు ఎందుకు వచ్చిందంటే, ఇక్కడ దుష్టత్వం ఒక ద్వారం గుండా ప్రవేశించి, మరొక ద్వారం గుండా బయటకు పోతుంది.

దివ్యఖుర్ఆన్ లో అత్తౌబా అధ్యాయంలోని 68వ వచనంలో అల్లాహ్ ఇలా ప్రకటించెను

– "إِنَّ الْمُنَافِقِينَ هُمْ الْفَاسِقُونَ" التوبة ٦٨.

అనువాదం –{కపటులు నిశ్చయంగా తిరుగుబాటుదారులు మరియు మూర్ఖులు (మొండితనం వారు)}. ఇటువంటి వారే ఇస్లామీయ ధర్మశాసనం నుండి స్వయంగా బయటకు వచ్చిన వారు. ఇంకా, కపటులు అవిశ్వాసుల (బహుదైవారాధకుల) కంటే ఎక్కువ నీచమైనవారని అల్లాహ్ ప్రకటించెను. దివ్యఖుర్ఆన్ లోని అన్నిసా అధ్యాయంలో 145వ వచనంలో అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు.

– "إِنَّ الْمُنَافِقِينَ فِي الدَّرْكِ الأَسْفَلِ مِنْ النَّارِ"

దివ్యవచనపు భాగం యొక్క అనువాదం – {కపటులు నరకాగ్ని యొక్క అట్టడుగు పొరలలో ఉంచబడతారు}, ఇంకా దివ్యఖుర్ఆన్ లోని అన్నిసా అధ్యాయంలోని 147వ వచనంలో ఇలా ప్రకటిస్తున్నాడు

"إِنَّ الْمُنَافِقِينَ يُخَادِعُونَ اللَّهَ وَهُوَ خَادِعُهُمْ" – దివ్యవచనం భావం యొక్క అనువాదం – అల్లాహ్ ను వెనుక వదిలేశామని కపటులు భావిస్తున్నారు, కాని వాస్తవానికి అల్లాహ్ కంటే కపటులే వెనుక బడిపోయారు

ఇంకా దివ్యఖుర్ఆన్ లో అల్ బఖరా అధ్యాయంలో 9,10 వ వచనాలలో అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు -

"يُخَادِعُونَ اللَّهَ وَالَّذِينَ آمَنُوا وَمَا يَخْدَعُونَ إِلا أَنفُسَهُمْ وَمَا يَشْعُرُونَ. فِي قُلُوبِهِمْ مَرَضٌ فَزَادَهُمْ اللَّهُ مَرَضًا وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ بِمَا كَانُوا يَكْذِبُونَ "– سورة البقرة ٩-١٠

దివ్యవచనం యొక్క అనువాదం - {అల్లాహ్ నూ, విశ్వాసులనూ వారు మోసం చేస్తున్నామని అనుకుంటున్నారు. కాని యథార్థంగా వారు తమను తాము తప్ప మరెవరినీ మోసం చెయ్యటం లేదు. అయితే ఈ విషయాన్ని వారు గ్రహించటం లేదు. వారు హృదయాలకు ఒక రోగం పట్టుకుంది. అల్లాహ్ ఆ రోగాన్ని మరింత అధికం చేశాడు.వారు చెప్పే ఈ అబద్ధానికి గాను, వారికి వ్యధాభరితమైన శిక్ష పడుతుంది}.

**కపటత్వంలోని రకాలు: కపటత్వం రెండు రకాలుగా విభజింపబడినది:**

**మొదటి రకం**, సిద్ధాంత పరమైన (తాత్విక) కపటత్వం (ఘోరమైన కపటత్వం), ఇది ఘోరమైన కపటత్వం. ఈ రకానికి చెందిన కపటులు పైకి ఇస్లాం ధర్మం పై విశ్వాసాన్ని మరియు నమ్మకాన్ని చూపుతూ, తమలోని అవిశ్వాసాన్ని కప్పి ఉంచుతారు. ఈ విధమైన కపటత్వం ఇస్లాం నుండి పూర్తిగా బహిష్కరింప జేస్తుంది. ఇటువంటి కపటులు నరకాగ్నిలోని అట్టడుగు భాగంలోనికి పంపబడతారు. ఏదేమైనా, అల్లాహ్ ఇటువంటి కపటులను అన్ని రకాల దుష్టత్వపు గుణాలు కలవారిగా వర్ణించినాడు - అవిశ్వాసం, దైవ విశ్వాసం లేకపోవటం,

ఇస్లాం ధర్మాన్ని మరియు ముస్లింలను ఎగతాళి చేయటం, తిరస్కరించటం మరియు ఇస్లాం ధర్మ విరోధుల వైపుకు మొగ్గి, పూర్తి ఆసక్తితో శత్రుత్వంలో పాలుపంచుకోవటం. దౌర్భాగ్యం వలన, ఇటువంటి కపటులు ప్రతి కాలంలో జీవించి ఉన్నారు, ప్రత్యేకంగా ఇస్లామీయ సామ్రాజ్యం అధికారంలో ఉన్నప్పుడు మరీ ఎక్కువగా ఉండేవారు. వారు తమ చెడు తలంపులను పైకి చూపలేక ముస్లింలుగా ప్రవర్తిస్తూ, రహస్యంగా ఇస్లాం ధర్మానికి వ్యతిరేకంగా కుతంత్రాలు పన్నేవారు. కపటత్వాన్ని నింపుకుని, ముస్లింల మధ్య ఉంటూ తమ ప్రాణాన్ని మరియు సంపదలను కాపాడుకుంటూ ఉండేవారు. కాబట్టి, కపటులు అల్లాహ్ పై, దైవదూతలపై, దివ్యగ్రంథాలపై, దైవ ప్రవక్తలపై మరియు ప్రళయదినం పై విశ్వాసాన్ని ప్రదర్శిస్తూ, లోలోపల వీటిన్నింటినీ తిరస్కరిస్తూ అవిశ్వాసంతో ఉంటారు. వారు అల్లాహ్ పై అస్సలు విశ్వాసం ఉంచరు. ఇంకా అల్లాహ్ తన సందేశహరుల ద్వారా మార్గభ్రష్టత్వం మరియు కఠిన శిక్షల నుండి ప్రజలను కాపాడటానికి, తన దివ్యసందేశాన్ని మార్గదర్శకత్వంగా పంపాడనే సత్యాన్ని కూడా నమ్మరు.

వాస్తవానికి, అల్లాహ్ ఆ కపటుల గురించిన నిజానిజాలను బట్టబయలు చేసి ఉన్నాడు, వారి రహస్యాలను తన దివ్యగ్రంథంలో అవతరింపజేసినాడు, ఇంకా వారి గుణగణాల గురించి వర్ణించినాడు. దీని ద్వారా విశ్వాసులు అలాంటి కపటులను కనిపెట్టి, వారి కుతంత్రాల నుండి కాపాడు కోవాలెను. ఖుర్ఆన్ లోని రెండో అధ్యాయమైన అల్ బఖర ప్రారంభంలో మొత్తం మానవజాతిని మూడు విధాలుగా అల్లాహ్ విభజించెను - విశ్వాసులు, అవిశ్వాసులు మరియు కపటులు. అల్లాహ్ ఇక్కడ విశ్వాసుల గురించి నాలుగు వచనాలలో, అవిశ్వాసుల గురించి రెండు వచనాలలో మరియు కపటుల గురించి పదమూడు వచనాలలో తెలిపెను. కపటుల గురించి అంత ఎక్కువగా వర్ణించటానికి కారణం - వారు అనేక విభిన్న లక్షణాలు కలిగి ఉండటం, ఇంకా ఇస్లామీయ సమాజానికి మరియు ముస్లింలకు వారు చేయటానికి ప్రయత్నించే అపాయం, హాని, అపకారం కూడా చాలా తీవ్రంగా ఉండటం. ముస్లింలలో బాగా కలిసిమెలిసి ఉంటారు, కాని వాస్తవానికి వారు ముస్లింల బద్ధవిరోధులు. వారి ఈ బద్ధశత్రుత్వాన్ని, ఏ సమయంలోనైనా ప్రదర్శించ వచ్చును. అయితే వారి గురించి తెలియని అజ్ఞానులు వీరిని శాంతిని స్థాపించటానికి ప్రయత్నిస్తున్న శాంతిదూతలుగా భ్రమ పడతారు. కాని అది అత్యంత ప్రమాదకరమైన అజ్ఞానం. ఈ రకమైన కపటత్వం ఆరు విధాలుగా విభజింపబడినది:

1- ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అసత్యం పలుకుతారని అభాండం వేయటం.

2- ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించిన వాటిలో కొన్నింటిని నిరాకరించటం.

3- ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను అసహ్యించుకోవటం.

4- ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించిన వాటిలో కొన్నింటిని అసహ్యించుకోవటం.

5- ఇస్లాం ధర్మపు తిరోగతి (declination) పై సంతోషపడటం మరియు సంతృప్తి చెందటం.

6- ఇస్లామీయ ధర్మపు విజయాలను అసహ్యించుకోవటం, ఏవగించుకోవటం.

**<u>రెండో రకం</u>,** ఆచరణాత్మక కపటత్వం (అల్పమైన కపటత్వం), హృదయంలో కొంత దైవవిశ్వాసాన్ని ఉంచుకుని కూడా, కపటులు చేసే చెడు పనులు ఈ రకమైన కపటత్వాన్ని సూచిస్తుంది. ఇది ఇస్లాం ధర్మం నుండి బహిష్కరింపజేయదు, కాని అటువైపుకు మార్గం చూపుతాయి. కపటత్వపు పనులు చేస్తున్నా కూడా ఇటువంటి

వారిలో ఇంకా దైవవిశ్వాసం మిగిలి ఉంటుంది. కాని కపటత్వం అధికమైతే, పూర్తి కపటుడిగా మారిపోతారు. ప్రవక్త ముహమ్మద్ **సల్లల్లాహు అలైహి వ సల్లం** ఇలా ఉపదేశించారు,

**"قوله ﷺ :(أربع من كن فيه كان منافقاً خالصاً. ومن كانت فيه خصلة منهن كانت فيه خصلة من النفاق حتى يدعها. إذا أؤتمن خان وإذا حدث كذب وإذا عاهد غدر وإذا خاصم فجر)"** متفق عليه

అనువాదం – "ఎవరిలోనైనా నాలుగు లక్షణాలు ఉన్నట్లయితే వారు పూర్తిగా కపటత్వం కలిగి ఉన్న వారవుతారు. ఎవరైనా వాటిలో ఒక లక్షణం కలిగి ఉంటే, ఆ గుణాన్ని వదలనంత వరకు వారు కపటత్వాన్ని కలిగి ఉన్న వారవుతారు. ఆ లక్షణాలు - మాట్లాడినప్పుడు, అసత్యం పలకటం, చేసిన ఒడంబడికను వంచించటం, చేసిన వాదనను భంగపరచటం మరియు ఘర్షణ పడినప్పుడు, సత్యాన్ని ఉల్లంఘించటం". కాబట్టి, ఎవరిలోనైనా ఈ నాలుగు లక్షణాలు ఉన్నట్లయితే, వారిలో అన్ని రకాల దుష్టత్వం మరియు కపటుల చిహ్నాలు ఉన్నట్లే. ఇంకా, ఎవరిలోనైనా వీటిలో ఏదైనా ఒక లక్షణం ఉన్నట్లయితే, వారు కపటత్వపు ఒక చిహ్నం కలిగి ఉన్నవారిగా గుర్తించ వలెను. వాస్తవానికి, మానవులలో కొన్ని మంచి, దైవవిశ్వాసపు చిహ్నాలు మరియు కొన్ని చెడు, కపటత్వపు చిహ్నాలు ఉంటాయి. వీటిలో ఎక్కువ ప్రభావితం చేసి, ముందుకు నడిపించిన చిహ్నం ఏదైతే ఉంటుందో, దాని ప్రతిఫలం (అల్లాహ్ యొక్క అనుగ్రహం గాని ఆగ్రహం (శిక్ష) గాని) మానవులు పొందుతారు. ఉదాహరణకు మస్జిద్ లో నమాజు చేయటానికి వెళ్ళటంలో ఆలస్యం చేయటమనేది కపటత్వానికి ఒక చిహ్నం. వాస్తవానికి ఇది ప్రవక్త ముహమ్మద్ **సల్లల్లాహు అలైహి వ సల్లం** యొక్క సహచరులు చాలా తీవ్రంగా భయపడిన కపటత్వపు అలవాట్లలోని ఒక ముఖ్యమైన దురలవాటు. ఇబ్నె ములైకాహ్ ఇలా తెలిపారు, "దాదాపు ౩౦ మంది ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం యొక్క సహచరులు (సహాబాలు) ఇటువంటి కపటత్వం నుండి తీవ్రంగా భయపడటం నేను చూశాను"

## సైద్ధాంతిక కపటత్వం మరియు ఆచరణాత్మక (అల్పమైన) కపటత్వం మధ్య ఉన్న భేదాలు:

1- సైద్ధాంతిక (ఘోరమైన) కపటత్వం ఇస్లాం నుండి బహిష్కరింపజేస్తుంది కాని ఆచరణాత్మక (అల్పమైన) కపటత్వం అలా చేయదు.

2- సైద్ధాంతిక (ఘోరమైన) కపటత్వం అంటే గుప్తంగానూ, మరియు బహిరంగంగానూ ఇస్లామీయ విశ్వాసాలను మరియు నియమనిబంధనలను ఖండించటం. కాని ఆచరణాత్మక (అల్పమైన) కపటత్వం అంటే ఇస్లామీయ మూలవిశ్వాసాలను కాకుండా, కేవలం ఆచారాలను మాత్రమే వ్యతిరేకించటం.

3- ఒక విశ్వాసిని సైద్ధాంతిక (ఘోరమైన) కపటుడిగా పరిగణించకూడదు. కాని అతడు కొన్ని ఆచరణాత్మక (అల్పమైన) కపటత్వపు పనులు చేస్తుండ వచ్చును.

4- ఎవరైనా సైద్ధాంతిక (ఘోరమైన) కపటత్వానికి అలవాటు పడినవారు సాధారణంగా పశ్చాత్తాప పడరు మరియు క్షమాభిక్ష వేడుకోరు. ఒకవేళ వారు పశ్చాత్తాప పడినా, దానిని అల్లాహ్ స్వీకరిస్తాడా లేదా అనేది ఒక వివాదాస్పదమైన విషయం. ఇంకో వైపు, ఆచరణాత్మక (అల్పమైన) కపటత్వం ఉన్న వ్యక్తి పశ్చాత్తాప పడతాడు, క్షమాభిక్ష వేడుకుంటాడు. ఒకవేళ వారు పశ్చాత్తాపపడితే, అల్లాహ్ స్వీకరించవచ్చు. తీవ్రమైన కపటత్వం ఉన్న వారి గురించి దివ్యఖుర్ఆన్ లోని అల్ బఖర అధ్యాయంలోని ౧౮వ వచనంలో అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు.

"صُمٌّ بُكْمٌ عُمْيٌ فَهُمْ لا يَرْجِعُونَ " – سورة البقرة : ١٨

దివ్యవచనపు భావం యొక్క అనువాదం – {చెవిటివారు, మూగవారు, మరియు గ్రుడ్డివారు, వారు ఎప్పటికీ మరలరు (సత్యమార్గం వైపునకు)}.

మరలటం అంటే ఇక్కడ ఇస్లాం వైపునకు హృదయపూర్వకంగా మరలిరావటం. వారి గురించి అల్లాహ్ దివ్యఖుర్ఆన్ లోని అత్తౌబా అధ్యాయంలోని ౧౨౬ వ వచనంలో ఇలా ప్రకటిస్తున్నాడు -

"أَوَلا يَرَوْنَ أَنَّهُمْ يُفْتَنُونَ فِي كُلِّ عَامٍ مَرَّةً أَوْ مَرَّتَيْنِ ثُمَّ لا يَتُوبُونَ وَلا هُمْ يَذَّكَّرُونَ" سورة التوبة : ١٢٦

- దివ్యవచనపు భావం యొక్క అనువాదం – {తాము ప్రతి సంవత్సరం ఒకటి, రెండుసార్లు పరీక్షకు గురిచెయ్యబడటాన్ని వారు చూడటం లేదా? కాని దీని తర్వాత కూడా వారు పశ్చాత్తాప పడటం లేదు. ఏ గుణపాఠాన్నీ నేర్చుకోవటం లేదు}.

ఇస్లామీయ ధర్మపు ఒక ప్రఖ్యాత పండితుడు (షేఖుల్ ఇస్లాం) ఇబ్నె తయిమియా ఇలా తెలిపారు," ఎల్లప్పుడూ కపటులు ఇస్లాం ధర్మాన్ని మరియు దైవ విశ్వాసాన్ని ప్రదర్శించుతూ ఉండటం వలన, వారి పశ్చాత్తాపం స్వీకరించ బడుతుందా, లేదా అనే విషయం పై పండితులు చర్చించుకున్నారు".

## 4. అల్ బిదాఅ (కల్పితాచారం) (The Novelty) - بدعت

**నిర్వచనం:** 'పూర్వ కాలంలో అటువంటిదేదీ ఉనికిలో ఉన్నట్లు నిదర్శనం, ఆధారం అస్సలు లేకుండా నూతనంగా ఏదైనా క్రొత్త విషయాన్ని పుట్టించటం' అనే ఆచరణ నుండి అల్ బిదాఅః (కల్పితాచారం) అనే పదం ఉత్పత్తి అయినది. ఇది అల్లాహ్ దివ్యఖుర్ఆన్ లో అల్ బఖర అధ్యాయంలోని 117 వవచనం లో చేసిన క్రింది ప్రకటనల వలే ఉన్నది. "بَدِيعُ السَّمَاوَاتِ وَالأَرْض" – **దివ్యవచనపు భావం యొక్క అనువాదం** – {భూమ్యాకాశాల (స్వర్గాల) ముఖ్యారంభం ఆయనకే చెందును}, దీని భావం ఏమిటంటే, పూర్వనిదర్శనాలేవి లేకుండానే సృష్టించగలిగిన ఆయనే వీటి సృష్టికారకుడు. ఇదే విషయాన్ని దివ్యఖుర్ఆన్ లో అల్ అహ్ఖాఫ్ అధ్యాయంలోని 9వ వచనంలో అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు, "قُلْ مَا كُنْتُ بِدْعًا مِنْ الرُّسُل" – దివ్యవచనపు భావం యొక్క అనువాదం – {ప్రకటించు **(ఓ ముహమ్మద్ ﷺ): "నేను ప్రవక్తల మధ్య నూతన, వింతైన చోద్యమైన, ఎన్నడూ వినని-కనని సిద్ధాంతాలను తెచ్చేవాడిని కాను**} అంటే అల్లాహ్ నుండి దివ్యసందేశాన్ని తెచ్చిన వారిలో నేనే మొదటి వాడిని కాను, కాని నాకు పూర్వం కూడా అనేక మంది సందేశహరులు వచ్చారు. అనే అల్లాహ్ యొక్క ప్రకటనను ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం తెలిపారు.

### కల్పితాచారం (అల్ బిదాఅ) రెండు రకాలుగా విభజింపబడినది:

1) అలవాట్లలో నూతన కల్పితాలు – అనుమతించబడినది.

2) ధర్మంలో నూతన కల్పితాలు – నిషేధించబడినది. మరల రెండు రకాలు

A)పలుకులలో సైద్ధాంతిక కల్పితాలు

B) ఆరాధనలలో కల్పితాలు – నాలుగు తరగతులుగా విభజింపబడినది.

i) మొదటి తరగతి – ఆరాధనల మూలాధారంలో కల్పితం.

ii) రెండో తరగతి – ఆరాధనలను హెచ్చించే కల్పితం.

iii) మూడో తరగతి – ఆరాధనల పద్ధతిలో కల్పితం.

iv) నాలుగో తరగతి – ఆరాధనా సమయంలో కల్పితం.

ఒక్కో రకాన్ని క్షుణ్ణంగా పరిశీలిద్దాం.

1) అలవాట్లలో కల్పితం, ఇది అనుమతించబడిని. ఉదాహరణకు – నూతన వస్తువులను కనిపెట్టడం, ఇది ఇస్లాం ధర్మంలో అనువతించబడినది. 'నిషేధించబడినది' అనే స్పష్టమైన సాక్ష్యాధారాలు లేని అలవాట్లన్నీ అనుమతించబడినవే - అనేది ఇస్లాం ధర్మంలోని మౌలిక నియమం, ప్రాథమిక నిబంధన.

2) ధర్మంలో కల్పితం, ఇస్లాం ధర్మపు ప్రాథమిక నియమాల కారణంగా ఇది నిషేధించబడినది. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఆదేశించారు, "من أحدث في أمرنا" - అనువాదం – "సరైన ప్రమాణిక కారణం లేకుండానే, మా వ్యవహారాలలో (అల్లాహ్ పంపిన ఇస్లామీయ జీవన విధానంలో) నూతన కల్పితాలను కనిపెట్టే వారు తిరస్కరించబడతారు"

**ధర్మంలో అల్ బిదాఅ (కల్పితాలు) అనేది మరల రెండు రకాలుగా విభజింపబడినది – మొదటిది** పలుకులలో సైద్ధాంతిక కల్పితాలు **కల్పించటం, రెండోది ఆరాధనలలో నూతన కల్పితాలు కల్పించటం.**

**A) మొదటి విభాగం**: పలుకులలో సైద్ధాంతికపరమైన కల్పితాలు కల్పించటం, జహ్మియాహ్, ముతజిలాహ్, రాఫిదాహ్ మొదలైన పలుకులలో మరియు దైవవిశ్వాసంలో దారి తప్పిన అనేక తరగతులు. ఉదాహరణకు – దివ్యఖుర్ఆన్ అల్లాహ్ యొక్క సృష్టి అనే ప్రకటన.

**B) రెండో విభాగం**: ఆరాధనలలో కల్పితాలు, అల్లాహ్ తెలిపిన పద్ధతిలో కాకుండా వేరే పద్ధతిలో ఆరాధించటం. ఇది నాలుగు తరగతులుగా విభజింపబడినది:

i) **మొదటి తరగతి**: ఆరాధనల మూలాధారంలో కల్పితం, అంటే అసలు ఇస్లామీయ షరియత్ (ధర్మశాస్త్రం)లో లేని నూతన ఆరాధనలను తీసుకరావటం. ఉదాహరణకు – ఇస్లామీయ మూలాధారాలలో ఎక్కడా అస్సలు ప్రస్తావించని నూతన ఆరాధనలను కల్పించటం, మీలాదున్నబీ వంటి పండగలను జరపటం... మొదలైనవి.

ii) **రెండో తరగతి**: ఆరాధనలను హెచ్చించటం - అల్లాహ్ ఆదేశించిన కొన్ని ప్రత్యేక ఆరాధనలలో అదనపు విషయాలను చేర్చటం, జొహర్ లేక అసర్ నమాజులోని నాలుగు రకాతులకు అదనంగా ఐదవ రకాతును చేర్చటం.

iii) **మూడో తరగతి:** ఆరాధనల పద్ధతిలో కల్పితం - అల్లాహ్ ఆదేశించిన ఆరాధనా పద్ధతులలో నూతన కల్పితాలు చేర్చటం. అంటే అల్లాహ్ తెలిపిన పద్ధతిలో కాకుండా వేరే క్రొత్త పద్ధతులలో ఆరాధించటం. గుంపుగా చేరి, లయబద్ధమైన రాగాలలో అల్లాహ్ ను స్తుతించడం, లేదా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సున్నత్ లకు విరుద్ధమైన పద్ధతిలో, ఏవైనా ఆరాధనలను స్వయంగా తనకే భారమయ్యేటంతటి తీవ్రంగా ఆచరించటం.

iv) **నాలుగో తరగతి:** ఆరాధనా సమయంలో కల్పితం. ఏవైనా ప్రత్యేక ఆరాధనలకు, అల్లాహ్ ఏనాడూ కేటాయించని ఆరాధనా సమయాలను కల్పించడం, ఉదాహరణకు – షాబాన్ నెల 15వ తేదీ దినాన్ని ఉపవాసం దినంగా, రాత్రిని ప్రార్థనల రాత్రిగా పరిగణించడం. ఎందుకంటే, ఉపవాసం ఉండటం మరియు రాత్రి ప్రార్థనలు చేయటం అనేది ఇస్లాం ధర్మపరంగా అనుమతింపబడినవే కాని వాటికోసం ఒక ప్రత్యేకమైన తేదీ మరియు సమయం కేటాయించడానికి స్పష్టమైన సాక్ష్యాధారాలు కావలసి ఉంటుంది.

**ఇస్లాంలో అన్ని రకాల నూతన కల్పితాలు తీసుకురావటం గురించిన అంతర్జాతీయ ధర్మశాసనం:**

ఇస్లాం ధర్మంలోని ప్రతి నూతన కల్పితం నిషేధించబడినది మరియు అది తప్పుడు దారి వైపుకు తీసుకు వెళ్తుంది. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రకటించారు, "وإياكم ومحدثات الأمور" – అనువాదం – "(ఇస్లాం ధర్మంలో) నూతన పోకడల గురించి, చాలా జాగ్రత్తగా ఉండండి, ఎందుకంటే ప్రతి నూతన పోకడ ఒక బిదాఅ (కల్పితం) మరియు ప్రతి బిదాఅ ఒక తప్పుడు మార్గం మరియు ప్రతి తప్పుడు మార్గం నరకాగ్నికి చేర్చుతుంది". ఇంకా వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు, "من عمل عملا" - అనువాదం – "సరైన ప్రమాణిక కారణం లేకుండానే, మా వ్యవహారాలలో (అల్లాహ్ పంపిన ఇస్లామీయ జీవన విధానంలో) నూతన కల్పితాలను కనిపెట్టిన వారెవరైనా సరే తిరస్కరించబడతారు"

ఇస్లాం ధర్మంలో క్రొత్తగా కనిపెట్టబడిన ప్రతి విషయం ఒక బిదాఅ (కల్పితం) అని మరియు ప్రతి కల్పితం స్వీకరించబడని ఒక తప్పుడు మార్గం అని ఈ రెండు హదీథ్ లు తెలుపుతున్నాయి. అంటే ఆరాధనలలో లేదా సిద్ధాంతాలలో నూతన పోకడలు, కల్పితాలు తీసుకురావటం నిషేధించబడినది. ఇంకా వాటి నిషేధం ఆయా కల్పితాల రకాలను బట్టి మార్పు చెందుతుంది. వాస్తవానికి వాటిలో కొన్ని, స్పష్టమైన అవిశ్వాసానికి చెందినవి. ఉదాహరణకు – సమాధుల చుట్టూ ప్రదక్షిణలు చేయటం ద్వారా ఆయా పుణ్యపురుషులకు దగ్గరవటానికి ప్రయత్నించటం లేక వారిని సహాయం అర్థించటం లేక బలి ఇవ్వటం లేక మొక్కుబడులు చెల్లించడం మొదలైనవి. ఇంకా జహ్మియా లేక ముతాజిలాహ్ ప్రజలు చేస్తున్న ప్రకటనలు, సమాధులపై గోరీల వంటి కట్టడాలు, అక్కడ చేసే ఆరాధనలు. ఇంతేగాక, ఇతర కల్పితాలు సైద్ధాంతిక అవిధేయతగా పరిగణించబడతాయి. ఉదాహరణకు – ఇస్లామీయ ధర్మ సాక్ష్యాధారాలకు విరుద్ధమైన అల్ ఖవారిజ్ లేక అల్ ఖదరియ్యా లేక అల్ ముర్జియ ప్రజల ప్రకటనలు మరియు సిద్ధాంతాలు. ఏదేమైనప్పటికీ, వాటిలో కొన్ని కల్పితాలు అల్లాహ్ యొక్క అవిధేయతకు చెందుతాయి. ఉదాహరణకు – మండుటెండలలో బయట నమాజు చేయటం మరియు మండుటెండలో ఉపవాసంతో బయటే గడపటం లేదా కామకోరికలు తగ్గించుకోవటానికి శస్త్ర చికిత్స ద్వారా వృషణాలు తీసివెయ్యడం లేదా పనిచెయ్యకుండా చేయటం.

## ముఖ్యసూచనలు:

ఎవరైతే కల్పితాలను మంచి కల్పితాలు మరియు చెడు కల్పితాలని విభజించేవారు పొరబడుతున్నారు. ఇంకా వారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఈ హదీథ్ కు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు - "فإن كل بدعة ضلالة" - అనువాదం – "ప్రతి నూతన కల్పితం ఒక తప్పుడు మార్గం", కాబట్టి, అన్ని రకాల నూతన కల్పితాలను ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తప్పుడు మార్గాలుగా పరిగణించెను. కాని కొంత మంది ప్రజలు కల్పితాలలో కొన్ని మంచివి కూడా ఉంటాయని దావా చేయుచున్నారు. ప్రముఖ ఇస్లామీయ పండితుడు హాఫిజ్ ఇబ్నె రజబ్ ఇలా తెలిపారు,

"ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క "كل بدعة ضلالة" – అనువాదం - "ప్రతి నూతన కల్పితం ఒక తప్పుడు మార్గం" అనేవి క్లుప్తమైన వారి నోటి పలుకులు, కాని భావంలో చాలా విశాలమైనవి, విస్తారమైనవి. ఇంకా ప్రవక్త ముహమ్మద్ **సల్లల్లాహుఅలైహి**వసల్లం ఉపదేశించిన ఇస్లామీయ ములసిద్ధాంతాలలో ఎటువంటి మినహాయింపూ లేదు. అలాగే వారి "من أحدث في أمرنا" – "ఎవరైతే ఏదైనా నూతన కల్పితం కనిబెడతారో" అనే దానికీ మంచి కల్పితం లేదై చెడు కల్పితం అనబడే విభజనా లేదు మరియు దానిలో ఒకదానికి ఎటువంటి మినహాయింపూ లేదు. కాబట్టి, ఎవరైనా నిరాధారమైన మరియు నిరూపించబడలేని, నూతన కల్పితాలను, పోకడలను ఇస్లాం ధర్మంలో భాగంగా క్రొత్తగా చేర్చేతే, అలాంటి వారు తప్పుడు మార్గం చూపుతున్నారని గ్రహించవలెను. సైద్ధాంతిక పరమైనది అయినా, లేక మాటల్లో – చేతల్లోనిది అయినా, బహిర్గతమైనది అయినా లేక అంతర్గతమైనది అయినా - ఇలాంటి వారి వాదలను ఇస్లాం ధర్మం ఒప్పుకోదు. వారు."

ఇంకా ముందుకు పోతే, ఇలాంటి ప్రజల దగ్గర "మంచి కల్పితం" అనే దానిని నిరూపించటానికి ఎలాంటి సాక్ష్యాధారాలు లేవు. ఒక్క ఉమర్ బిన్ ఖత్తాబ్ రదియల్లాహు అన్హు తరావీహ్ (రమాదాన్ నెల రాత్రులలో చేసే ప్రత్యేక ఐచ్ఛిక, స్వచ్ఛంద నమాజులు) గురించి "ఏమి మంచి కల్పితం" అనే ప్రకటన తప్ప.

అంతేకాకుండా, ఇస్లాం ధర్మంలో అనేక క్రొత్త విషయాలు చోటు చేసుకున్నాయని కూడా వారు అంటుంటారు. అటువంటి వాటిని ముందు తరాల పుణ్యపురుషులు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణించిన తర్వాతి మొదటి మూడు శతాబ్దాలలో నివసించిన ఉత్తమ పురుషులు) ఎవ్వరూ నిరాకరించలేదని వాదిస్తుంటారు. వాటికి కొన్ని ఉదాహరణలు: దివ్యఖుర్ఆన్ ను ఒక గ్రంథరూపంలో జమచేయటం, హదీథ్ లను నమోదు చేయటం వంటివి.

వాస్తవంలో వీటికి ఇస్లాం ధర్మంలో ఆధారాలున్నాయి. కాబట్టి అవి నూతన పోకడలు, కల్పితాల క్రిందికి రావు. ఉమర్ బిన్ ఖత్తాబ్ రదియల్లాహు అన్హు చేసిన తరావీహ్ ల ప్రకటన విషయంలో – ఆయన ఉద్దేశం పూర్తిగా భాషాపరమైనదే కాని ధర్మసంబంధమైనది కాదు. నిజానికి, నూతన కల్పితాలు నిరూపించుకోవటానికి ఇస్లాం ధర్మంలో ఎలాంటి ఆధారాలు లేవు, అవకాశాలు లేవు.

ఇంకా, దివ్యఖుర్ఆన్ ను ఒక గ్రంథరూపంలో జమచేయటం అనే దానికి ఇస్లాం ధర్మంలో ఆధారాలు ఉన్నాయి. ఎందుకంటే ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తన సహచరులలో కొందరిని, అవతరించిన ఆయత్ (వచనా) లను వ్రాయమని ఆదేశించేవారు. అలా వేర్వేరుగా వ్రాయబడిన విభిన్న పత్రాలను సహచరులు జమ చేసి, ఒక గ్రంథరూపంలో భద్రపరచారు. అలాగే, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తన సహచరలతో మూడు సార్లు తరావీహ్ (రమదాన్ నెలలో ప్రత్యేకంగా చేసే రాత్రి పూట అదనపు నమాజులు) నమాజులు చేసారు. ఆ తర్వాత, తరావీహ్ నమాజు ప్రజలపై తప్పని సరి అయిపోతుందేమో అనే భావంతో, దానిని కొనసాగించలేదు.

కాని, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో సహచరులు ఎవరికి వారే, ఇమాం లేకుండానే తరావీహ్ నమాజు చదివివేరు. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణం తర్వాత ఉమర్ బిన్ ఖత్తాబ్ రదియల్లాహు అన్హు ప్రజలను ఒక ఇమాం వెనుక జమచేసి, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చదివించినట్లుగా తరావీహ్ నమాజు చదివించెను. కాబట్టి, ఇది ఖచ్చితంగా ఇస్లాం ధర్మంలో ప్రవేశ పెట్టబడిన నూతన కల్పితం అస్సలు కాజాలదు.

హదీథ్ లను నమోదు చేయటం గురించి, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక్కోసారి అనుమతి కోరిన తన సహచరులలో కొందరికి హదీథ్ లు వ్రాయటానికి అనుమతి ఇచ్చేవారు. నిజానికి, అటువంటి అనుమతి సహచరులందరికీ ఇవ్వకపోవటానికి కారణం, ప్రజలు హదీథ్ ఉపదేశాల మరియు ఖుర్ఆన్ ఆయత్ (ప్రవచనాలు) ల మధ్య కన్ఫ్యూజ్ కాకూడదనే ఆయన అభిప్రాయం. కాబట్టి, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణం తర్వాత ఈ కారణం యొక్క అవసరం లేకుండా పోయినది. ఎందుకంటే ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క మరణం కంటే ముందు, ఖుర్ఆన్ ఆయత్ (ప్రవచనాలు) కూలంకషంగా పరీక్షించబడినాయి, తనిఖీ చేయబడినాయి మరియు సరిచూడ బడినాయి.

కాబట్టి, ముస్లింలు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హదీథ్ (ఉల్లేఖన) లను కాలక్రమంలో నశించిపోకుండా, భద్రపరచాలనే ఉద్దేశ్యంతో నమోదు చేశారు. అల్లాహ్ యొక్క అంతిమ దివ్యసందేశాన్ని (ఖుర్ఆన్) మరియు అంతిమ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఉల్లేఖనలను మూర్ఖులు, అజ్ఞానులు నష్టం కలుగజేయకుండా భద్రపరచిన అలాంటి గొప్ప ముస్లిం పండితులకు అల్లాహ్ అనేక దీవెనలు ప్రసాదించుగాక.

## నేడు ఎక్కువగా కనబడుతున్న కొన్ని నూతన కల్పితాలు:

1)ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క జన్మదినం జరపటం.

2)అల్లాహ్ ను ఆరాధనలలో మరియు అల్లాహ్ కు సన్నిహితమవటంలో నూతన పోకడలు కల్పించటం

నేటి రోజులలో అనేక నూతన కల్పితాలు కనబడుతున్నాయి. ఎందుకంటే ప్రజలలో సరైన జ్ఞానం తగ్గిపోయినది. మరియు ఎవరైతే అల్లాహ్ ను ఆరాధిస్తున్నారో, వారు ఇలాంటి నూతన పోకడలను అల్లాహ్ ఆదేశాలుగా భావిస్తున్నారు. అంతేకాక దైవారాధనలలో మరియు అలవాట్లలో అవిశ్వాసులను అనుసరించే వారు వ్యాపిస్తున్నారు. ఈ రాబోయే పరిస్థితిని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక హదీథ్ లో ఇలా వివరించారు, "لتتبعن سنن من كان قبلكم" - అనువాదం – **"మీ పూర్వీకులు తప్పుదోవ పట్టిన విధంగానే మీరు కూడా తప్పుదోవ పడతారు"**.

**రబి అల్ అవ్వల్ నెలలో** (ఇస్లామీయ కాలెండరులోని మూడవ నెలలో) **ప్రవక్త ముహమ్మద్** సల్లల్లాహు అలైహి వసల్లం **యొక్క జన్మదినాన్ని (మీలాదున్నబీ) జరుపుకోవటం:**

నిజానికి, ఇది క్రైస్తవులు జరుపుకునే 'క్రిష్టమస్' అనే పండుగను పోలి ఉన్నది; అజ్ఞాన ముస్లింలు మరియు తప్పుదోవ పట్టిన ముస్లిం పండితులు రబి అల్ అవ్వల్ నెలలో ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క జన్మదినాన్ని ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నారు. కొంతమంది ఈ పండుగను మస్జిద్ లలో జరుపు కుంటున్నారు మరి కొందరు తమ ఇళ్ళల్లో లేదా ప్రత్యేకంగా అలంకరించిన ప్రదేశాలలో జరుపు కుంటున్నారు. క్రైస్తవులు జరుపుకునే క్రిష్టమస్ అనే కల్పితం వంటి ఈ ముస్లిం ల నూతన కల్పిత ఉత్సవాలలో అనేక మంది ప్రజలు హాజరు అవుతున్నారు.

ఇస్లాం ధర్మంలో ఇది నూతన కల్పితంగా పుట్టడటమే కాకుండా, ఇటువంటి పండుగలలో ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను మితిమీరి స్తుతించే అనేక కవితాగానాలు, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం

ను సహాయం కోసం అర్థించటం మొదలైన అనేక విధాల బహుదైవారాధన పద్ధతులు, అసహ్యాకరమైన పద్ధతులు కూడా చోటు చేసుకున్నాయి. అయితే ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయంగా ఇలాంటి వాటిని నిషేధించెను. "لا تطروني" - అనువాదం – "మర్యం కుమారుడైన జీసస్ (అలైహిస్సలాం)ను హద్దుమీరి స్తుతించినట్లుగా మీరు నన్ను స్తుతించవద్దు, కాని నన్ను అల్లాహ్ యొక్క దాసుడు అని మరియు అల్లాహ్ యొక్క ప్రవక్త అని మాత్రమే పిలవ వలెను."

ఇటువంటి ప్రజలు, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయంగా డప్పులతో మరియు ఇతర సూఫీలు వాడే సంగీత పరికరాలతో, చెవుల కింపైన మరియు మృదుమధురమైన పాటలతో కూడిన ఆ జన్మదిన పండుగలకు హాజరవుతారని అపోహ పడుతున్నారు. అంతే కాకుండా, ఇటువంటి పండుగలలో స్త్రీపురుషులు కలిసి ఒకే చోట ఉండటం వలన దుర్బుద్ధి పుట్టి, వ్యభిచారానికి దారితీసే అవకాశాలుంటాయి. నిజానికి ఇటువంటిదేదీ జరగక, కేవలం ఉత్సాహంగా, ఆనందంగా ఇటువంటి పండుగలను జరుపుకున్నా కూడా ఇలా చేయటమనేది ఒక నూతన కల్పితమనే విషయాన్ని త్రోసిపుచ్చదు. ప్రతి నూతన కల్పితం చెడు మార్గం వైపునకు దారితీస్తుంది. అంతేకాక, పైన తెలిపిన చెడు సంప్రదాయాలకు, పాపపు పనులకు ఇది ఒక అనివార్యమైన మార్గంగా మారుతుంది.

అల్లాహ్ యొక్క అంతిమ సందేశంలో (ఖుర్ఆన్), అల్లాహ్ యొక్క అంతిమ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఉత్తమమైన మొదటి మూడు శతాబ్దాలలోని పుణ్యపురుషుల ఆచరణలలో ఎక్కడా కనిపించక పోవటం వలన ఇది బిదాఅ (నూతన కల్పితం) అయినది. అయితే, ఎలాగోలా ఇది నాలుగవ శతాబ్దంలో ఫాతిమీ సామ్రాజ్య కాలంలో మొదలైనది.

అల్ ఇమాం అబు హఫ్స్ తాజుద్దీన్ అల్ ఫాకిహానీ ఇలా తెలుపారు, "తాము కూడా అనుసరించటానికి, కొంత మంది మంచి వ్యక్తులు మాటిమాటికీ నన్ను రబి అల్ అవ్వల్ లో కొంతమంది ఒకచోట గుమిగూడి చేసే అల్ మౌలిద్ (పుట్టినరోజు) అనే ఉత్సవానికి ఇస్లాం ధర్మంలో ఏదైనా ఆధారమున్నదా, లేదా? అని ప్రశ్నించారు. వారు ఆ ప్రశ్నను ప్రత్యేకమైన పద్ధతిలో తమకు అనుకూలమైన జవాబు రాబట్టాలనే సంకల్పంతో మాటిమాటికీ అడిగేవారు. అప్పుడు నేను కేవలం అల్లాహ్ యొక్క శుభాశీస్సులనే ఆశిస్తూ, వారితో ఇలా పలికాను, 'దివ్యఖుర్ఆన్ మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సున్నత్ లలో మౌలిద్ (పుట్టినరోజు) గురించి నాకు ఎటువంటి ఆధారాలు దొరకలేదు మరియు సరైన ధర్మజ్ఞానం కలిగిన ప్రసిద్ధ ఇస్లామీయ పండితులు ఎవ్వరూ ఇలాంటి ఉత్సవాలు, పండుగలు చేయలేదు. కాబట్టి, ఖచ్చితంగా అసత్యపరులు మొదలు పెట్టిన ఒక నూతన కల్పితమిది.

షేఖ్ అల్ ఇస్లాం ఇబ్నె తైమియా ఇలా తెలిపారు "మరియు ప్రజలు క్రైస్తవులను అనుసరిస్తూ లేక ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై తమ మితిమీరిన ప్రేమాభిమానాలను ప్రదర్శించటానికి, ఆయన జన్మతేదీలో ఉన్న భేదాభిప్రాయాలను దాచిపెట్టి, మీలాదున్నబీని, ఒక పండుగగా జరపటం అనేది ఒక నూతన కల్పితం. వాస్తవానికి, మన ప్రాచీన పుణ్యపురుషులు దాని ఉనికినే గుర్తించలేదు. ఒకవేళ ఇది ఒక స్వచ్ఛమైన మంచి పని అని వారు భావించి ఉన్నట్లయితే, దీనిని వారు తప్పకుండా చేసేవారు. ఎందుకంటే, పుణ్యాలు సంపాదించటంలో వారు చూపిన ఆసక్తి, ఆతృత, కుతూహలం ఇంకెవ్వరూ చూపలేరు.

వాస్తవానికి, వారు (మొదటి మూడు తరాల వారు) తమ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై అధికంగా ప్రేమాభిమానాలు చూపేవారు మరియు పుణ్యకార్యాలు చేయటానకి ప్రాధాన్యత నిచ్చేవారు. నిజానికి, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహుఅలైహివసల్లం ను అనుసరించటం మరియు విధేయత చూపటం మొదలైన అనుమతింపబడిన పనుల ద్వారానే ఆయనపై ప్రేమాభిమానాలు ప్రదర్శించగలం అనే విషయాన్ని వారు గ్రహించారు. వారు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై గల తమ ప్రేమాభిమానాలను ఆయన ఆదేశాలను బహిరంగంగా మరియు అంతర్గంతంగా శిరసావహించేవారు, సున్నత్ లను పున:స్థాపించటానికి ప్రయత్నించేవారు, ఆయన సందేశాన్ని సాధ్యమైనంత వరకు వ్యాపింపజేసేవారు, మనస్పూర్తిగా దీనికోసం అవసరమైతే మాటలతోమరియు చేతలతో పోరాటం చేయటానికి కూడా వెనుకాడే వారు కాదు.

ఆరంభంలో ఇస్లాం స్వీకరించిన వారు, మక్కా వదిలి మదీనాకు వలస పోయిన ముహాజిర్ లు, మక్కా నుండి వలస వచ్చిన వారికి పూర్తి సహాయసహకారాలందించిన అన్సారులు, ఇంకా ఎవరైతే ఆయనను ఖచ్చితంగా అనుసరించేవారో (దైవవిశ్వాసంలో) వారు, పాటించిన సరైన పద్ధతి.

ఇటువంటి జన్మదిన వేడుకలు (మీలాదున్నబీ) వంటివి తర్వాత తర్వాత పుణ్యపురుషుల, ఔలియాల, ఇమాంల జన్మదిన వేడుకలు, ఉరుసులు జరుపుకునే ఆచారంగా మారిపోయినవి. ఈ విధంగా ఇఅల్ బిదాఅ (నూతన కల్పితా) లను ఖండిస్తూ, అనేక వ్యాసాలు వ్రాయబడినవి. ఇలా ఇస్లాం ధర్మంలో ఒక పెద్ద దుష్టాచారానికి మార్గం ఏర్పడినది.

**అల్లాహ్ యొక్క ఆరాధనలలో మరియు అల్లాహ్ కు దగ్గరవటానికి ప్రయత్నించటంలో నూతన కల్పితాలు:**

ఈనాడు ఆరాధనలలో, ప్రార్ధనలలో అనేక నూతన కల్పితాలు కనబడుతున్నాయి. నిజానికి, ఆరాధనలకు ముఖ్యాధారం సరైన ప్రామాణికత. కాబట్టి అంత తేలికగా ఆరాధనలను సరైన ప్రామాణికత, సాక్ష్యాధారాలు లేకుండా చట్టబద్ధం కాకూడదు. ఇంకా, వేటికైతే సాక్ష్యాధారలు ఉండవో, అవి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఆచారవ్యవహారాలకు విరుద్ధంగా తీసుకు వచ్చిన నూతన కల్పితాలని గ్రహించవలెను. ఒక హదీథ్ లో ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించారు - "من عمل عملا" - అనువాదం – "సరైన ప్రమాణిక కారణం లేకుండానే, మా వ్యవహారాలలో (అల్లాహ్ పంపిన ఇస్లామీయ జీవన విధానంలో) నూతన కల్పితాలను కనిపెట్టిన వారెవరైనా సరే తిరస్కరించబడతారు"

## సరైన సాక్ష్యాధారాలు లేకుండా, ప్రజలు ఆచరిస్తున్న ఆరాధనలు అనేకం ఉన్నాయి. వాటిలో కొన్ని:

నమాజు చేయటానికి ముందు బిగ్గరగా తన సంకల్పాన్ని ప్రకటించటం, ఉదాహరణకు, 'అల్లాహ్ కోసం నేను ఫలానా ఫలానా నమాజు చేయటానికి సంకల్పం చేసుకున్నాను' అనేది మనకు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సున్నత్ లలో ఎక్కడా కనబడపోక పోవటం వలన ఇది ఒక నూతన కల్పితం. అంతే కాక, అల్లాహ్ యొక్క ఈ ప్రకటన, "قُلْ أَتُعَلِّمُونَ اللَّهَ بِدِينِكُمْ وَاللَّهُ يَعْلَمُ مَا فِي السَّمَاوَاتِ وَمَا فِي الأَرْضِ وَاللَّهُ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ" - అనువాదం {ప్రకటించు (ఓ ముహమ్మద్ ^): "ఏమిటీ! మీ ధర్మం గురించి అల్లాహ్ నే ఆదేశించాలనుకుంటున్నావా? కాని, భూమ్యాకాశాల మధ్యలో ఉన్నది అల్లాహ్ కు సంపూర్ణంగా తెలుసు: ప్రతిదాని గురించి ఆయన సంపూర్ణజ్ఞానం కలిగి ఉన్నాడు}.

నిజానికి, సంకల్పం అనేది మనస్సులో వెలువడేది, ఎందుకంటే మనస్సు (హృదయం) యొక్క పనులలో అదొకటి, కాని అది నాలుక పని కాదు. అలాగే, నమాజు తర్వాత గుంపుగా, పబ్లిక్ గా దుఆ చేయటం.ఎందుకంటే, ప్రతి ఒక్కరూ, స్వయంగా దుఆ చేయవలసి ఉన్నది గాని గుంపుగా కాదు.

అలాగే ఇంకో నూతన కల్పితం - కొన్ని సందర్భాలలో దుఆ చేసిన (వేడుకున్న) తర్వాత ప్రత్యేకంగా సూరహ్ ఫాతిహ్ పఠించటం. (సహాయం కోసం అల్లాహ్ ను ప్రార్థించటం) మరియు చనిపోయిన వారి కోసం సమర్పించటం. ఇంకా ఉత్తర క్రియలు (మరణానంతరం పాటించే ఆచారాలు), ప్రజలకు విందు భోజనాలు పెట్టడం మరియు అక్కడ ఖుర్ఆన్ పఠించడానికి ఎవరినైనా నియమించడం వంటివి నూతనంగా కనిపెట్టిన ఆచారాలు. అంతేకాక, అలాంటి ఆచారాలు చనిపోయిన వారికి ప్రయోజనం చేకూరుస్తాయని వారు నమ్ముతున్నారు. కాని అలా చేయమని అల్లాహ్ ఏనాడూ ఆదేశించక పోవటం వలన, అది ఒక దారి తప్పిన నూతన కల్పితం.

అలాగే, మరికొన్ని దారి తప్పిన నూతన కల్పిత ఆచారాలు - అల్ ఇస్రా వల్ మేరాజ్ మరియు అల్ హిజ్రాహ్ అన్నబవీయహ్ (ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం మక్కా నుండి మదీనాకు వలస పోయిన **రోజు**) నాడు పండుగలు చేయటం. ఇవి కూడా సరైన సాక్ష్యాధారాలు లేని ఇస్లాం ధర్మంలో క్రొత్తగా కనిపెట్టబడిన కల్పిత ఆచారాలు. ఇంకా, కొంతమంది అల్ ఉమ్రా అర్రజబీయహ్ అనే పేరుతో రజబ్ (ఇస్లామీయ కాలెండరులోని 7వ నెల) నెలలో ఉమ్రా (ప్రత్యేక పద్ధతిలో మక్కా యాత్ర) చేయటం కూడా అలాంటి నూతన కల్పిత ఆచారమే. నిజానికి, ఈ నెలలో ప్రత్యేకమైన పద్ధతిలో జరప వలసిన ఆరాధనలు ఏమీ లేవు.

ఇంకొన్ని నూతనంగా కనిపెట్టబడిన కల్పితా ఆచారాలలో అల్లాహ్ ఆదేశించిన ప్రార్థనా సూక్తులు, పద్ధతులు మరియు సమయాలకు బద్ధవిరుద్ధమైన పద్ధతులలోని సూఫీ ప్రార్థనలు కూడా వస్తాయి.

అలాంటిదే ఇంకో బిదాఅః (నూతన కల్పితం) షాబాన్ (ఇస్లామీయ కాలెండరు లోని 8వ నెల) 15వ తేదీని ప్రత్యేక మైన దినంగా భావించి, ఆ రోజున ఉపవాసం ఉండటం మరియు ఆ రాత్రి జాగరణ చేస్తూ, ఆరాధనలు చేయటం కూడా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం యొక్క సున్నత్ లలో ఎక్కడా నమోదు చేయబడలేదు.

అలాంటివే మరికొన్ని బిదాఅఃలు (నూతన కల్పితం) పుణ్యపురుషుల సమాధులపై కట్టడాలు, అక్కడ ప్రార్థనల చేసే ప్రాంతాలుగా మార్చడం, వాటిని దర్శించి ఆ మృతులను సహాయం అర్థించటం వంటి బహుదైవారాధన పనులు ఆచరించడం, ఇంకా మహిళులను కూడా దర్శనానికి అనుమతి ఇవ్వడం (అలా మాటిమాటికి మహిళలు సమాధులను సందర్శించటం నిషేధించబడినది) వంటివి.

## చివరిగా:

బిదాఅఃలను (నూతన కల్పితాచారాలను) మనం అవిశ్వాసుల సందేశం గా చెప్పవచ్చును. ఇవి మన ఇస్లామీయ ధర్మంలో క్రొత్తగా చేరిన పోకడలు. అటువంటి వాటిని ఆచరించమని అల్లాహ్ గాని లేదా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం గాని ఆదేశించలేదు. వాస్తవానికి, బిదాఅః అనేది ఘోరమైన మహాపాపాల కంటే నీచమైనది. వీటి వలన షైతాన్ సంతోషపడతాడు. ఎందుకంటే, పాపాత్ముడికి తను చేసేది పాపాం అని తెలుస్తుంది, తర్వాత ఎప్పుడైనా మంచి మార్గంలోనికి రావాలని తలంచినప్పుడు, పశ్చాత్తాప పడి క్షమాభిక్ష వేడుకుంటాడు. కాని బిదాఅః (నూతన కల్పితాచారలలో) మునిగి ఉన్నవాడికి తను చేస్తున్న అస్వీకారపు పనిని కూడా అల్లాహ్ కు చేరువయ్యే ఒక విధమైన

ఆరాధనగానే నమ్మటం వలన, అతడు అస్సలు పశ్చాత్తాప పడక పోవటానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. అంతే కాక, అటువంటి వారు సమాజంలో ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం యొక్క సున్నత్ లను సర్వనాశనం చేస్తు, క్రొత్త క్రొత్త ఆచారవ్యవహారాలను తెచ్చిన వారువుతారు. అటువంటి వారు సమాజపు బహిష్కరణకు అర్హులవు తారు.

కాబట్టి, బిదాఅః (నూతన కల్పితాచారములు) ప్రజలను అల్లాహ్ కు దూరం చేస్తాయి. అల్లాహ్ యొక్క ఆగ్రహానికి మరియు కఠిన శిక్షకు గురి చేస్తాయి. మనస్సులో తప్పడు దారిని, దుష్టత్వాన్ని మరియు లంచగొండితనాన్ని నాటుతాయి.